జనవరి - 2020

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 06 |
| యోకెబెదు | రేచెల్ జోసఫ్ | 08 |
| మదర్ తెరీసా | | 10 |
| | బ్రదర్ కె. సామ్రాట్ | |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 13 |
| సాక్ష్యము | పార్వతి, వినుకొండ | 14 |
| క్రొత్త సంవత్సరము | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 16 |
| బైబిలు కథలు-ఎస్తేరు | | 18 |
| | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | |
| క్రొత్త కోణాలు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - | బైబిల్ క్విజ్ | 24 |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | |


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 250/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లాపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9704255416

బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రభువునందు ప్రియ పరిశుద్ధత పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

2000 సంవత్సరానికి ఈ యుగ అంతము అని చాలా మంది ప్రవచించారు. కాదు కాదు 2012కి అని కొంతమంది నొక్కివక్కానించారు. సినిమాలు కూడా తీశారు కాని దేవుడు తమ అపారమైన కృపలో రాకడము ఆలస్యం చేస్తూ వున్నాడు. కొందరు ఆలస్యం అని ఎంచుకొన్నట్టు ప్రభువు తమ వాగ్ధానం గురించి ఆలస్యంచేయువాడు కాదు. గాని ఎవడును నశియించవలెనని నిశ్చచింపక, అందరు మారుమనస్సు పొంద వలెనని కొరుచూ, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు. 2 పేతురు 3:9.

కనుక ప్రభువు రాకడని గురించి జోస్యం చెప్పేవారి మాటలు విశ్వసించకండి ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును అంటే ఎవరికి తెలియకుండా వచ్చును. కనుక మనమెల్లప్పుడు సిద్ధముగా వుండవలెనని జ్ఞాపకము చేసుకొనండి. నూతన శతాబ్ధిలో 20వ సంవత్సరంలోనికి వచ్చాము. ఎన్నో దీవెనలు మనకు ఇచ్చుటకు దేవుడు మన వాకిట నిలువబడి వున్నాడు. ప్రతిరోజు ఈ సంగతి గుర్తించుకొనండి. ఆశీర్వాదములు మన వాకిటనే వున్నవి మనమే పొందలేకపోతున్నాము. ఈ సంవత్సరంలోనైనా మన వాకిటనున్న ఆశీర్వాదాలు పొందుటకు దేవుని ఇష్టులుగా నడుచుకుందాం.

క్విజ్‌లో ఎక్కువ మంది పాల్గోనడం లేదు. పాల్గోని బహుమతులు పొందండి. పత్రికను ప్రశంసిస్తూ ఉత్తరాలు రాసిన వారికందరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్య గమనికి పెరుగుతున్న ధరలు దృష్ట్యా పరిశుద్ధత సంవత్సరం చందా 250 రూపాయిలుగా పెంచక తప్పలేదు. కనుక చందాదారులు సహకరించవలసిందిగా మనవి.

2020 దేవుడు మనకి తోడైవున్న సంవత్సరముగా గుర్తింబడినది. ఈ సంవత్సరమంతా దేవుడు మనకి తోడుగా వున్నాడు కనుక అందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా వుండి దేవుని కొరకు కనిపెట్ట వలసిందిగా మనవి. "యెహోవా కొరకు కనిపెట్టు వారలారా, మీరందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా నుండుడి". కీర్తన 31:24. ఆమెన్....

-ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

22

## (అపొస్తలుడు మూడవభాగం)

– కొడవటికంటి

పెంతెకొస్తు పండుగ ఇంకా ఇరవైఎనిమిది రోజులు ఉంది. పులియని రొట్టెల పండుగ కొరింథులో ప్రారంభ మైయింది. పస్కా అయిపోయిన తర్వాత ఏడు వారాలకు వస్తుంది. పెంతెకొస్తు నాటికి యెరూషలేము చేరాలని పౌలు నిర్ణయం. ఉదయాన్నే త్రోయలో అందరూ ఓడ ఎక్కారు. పౌలు మాత్రం "అస్సు వరకు నడచి వస్తాను. అక్కడ మిమ్మల్ని కలుసుకొని ఓడ ఎక్కుతాను" అన్నాడు. పౌలు అలాంటి నిర్ణయం ఎందుకు తీసుకున్నారో ఎవరికీ అర్థం కాలేదు. రాత్రంతా ప్రసంగిస్తూనే నిద్ర లేకుండా ఉండి ఇప్పుడు ముప్పై మైళ్ళు కాలినడక నడిచేంత శక్తి ఈ అరవైరెండు సంవత్సరాల ప్రభువు బిడ్డకు ఉందంటే ఇది దేవుని దీవెనే అనడానికి తన దగ్గర అంత దూరం నడిచే శక్తి లేదని తనకు తెలుసు. రాత్రంతా నిద్రలేనందున అందరూ ఓడలో నిద్రపోతుంటే పౌలుని గురించిన ఆలోచనలతో తిమోతికి నిద్ర పట్టలేదు. లూకా ఎప్పుడు వచ్చి తన ప్రక్కన కూర్చున్నాడో కూడా గమనించలేదు. తన వీపు మీద లూకా చెయ్యి వేస్తే అప్పుడు అటు చూసి "ఇంత దూరం ఆయన నడవటం మంచిదంటారా? అనవసరంగా ఆయనను ఆ విధంగా నడవద్దని వైద్యునిగా మీరు సలహా ఇవ్వవచ్చుగదా!" అన్నాడు తిమోతి. "నేను కూడా అదే ఆలోచిస్తున్నాను. ఆయన అస్సు వరకు నడచి వస్తానంటే నేనెందుకు మౌనంగా ఉన్నానో నాకే అర్థం కావటం లేదు" అన్నాడు.

సాయంకాలం సముద్రంలోకి సూర్యుడు కృంగుతుంటే త్రోయనుండి అర్ధచంద్రాకారపు తన ప్రయాణం ముగించు కొని ఓడ అస్సు రేవునకు చేరుతుంటే పౌలు ఎత్తైన అరుగుమీద నిలువబడి ఓడలోని యౌవనస్థులైన శిష్యులకు స్వాగతం చెప్తుంటే ఒడ్డునున్న పౌలు, యౌవనుడా? ఓడలో ఉన్న శిష్యులు యౌవనులా? అన్న ఆలోచనలో పడ్డాడు.

అస్సు రేవులో ఒకరోజు ఆగిన తర్వాత మిలేతు రేవు చేరాము. అంత వరకు తాము ఇంతకుముందు తిరిగిన ప్రదేశాలలోనే తిరుగుతున్నట్లుగా అనిపించింది. కాని మిలేతు చేరిన తర్వాత వేరే దీవులలో ప్రయాణం చేస్తున్నట్లుగా ఉంది. ఒకరోజు ప్రయాణం తర్వాత ఒక రేవు వచ్చింది. అక్కడ ఓడ కొంతసమయం ఆగింది. ఉద యం, సాయంకాలం ఓడలోనే ప్రార్థన కూటం పెట్టు కొనేవారు. సరుకులు దించుకోవటం, ఎత్తుకోవటం ఆలస్యమైతే ఒడ్డున ప్రార్థన కూటం జరిపేవారు. ఓడలోని ప్రయాణికులు కూడా ప్రార్థనలో కూడుకొనేవారు. ఈజి యన్ సముద్రంలో ఉన్న వందలాది ద్వీపాలలో ప్రతి ఒక్క దీవి ఏదో ఒక విషయంలో ప్రసిద్ధి కెక్కి పేరు గాంచినదే అనిపిస్తుంది. ప్రతిసారీ ఓడ, రేవున ఆగినప్పుడు పౌలు, లూకా తప్పితే మిగిలిన ఏడుగురు సంతోషంతో అక్కడ చూడవలసిన ప్రదేశాలు చూడటం పాటలు పాడుకోవటం వలన ప్రయాణం సంతోషంగా సాగింది. మెతులే ఓడరేవు కొంచెం నాగరీకంగా కని పిస్తుంది. అది అస్సోస్ ద్వీపానికి రేవు పట్టణం. తర్వాత వచ్చిన ద్వీపము చియోస్. అస్సోస్, సమోస్ ద్వీపాల మధ్య ఉన్న ద్వీపం. అయితే ఈ ద్వీపం దగ్గర ఓడ నిలపలేదు. ఈ ఓడరేవులో అద్భుతమైన, ఉన్నతమైన మధువు లభ్యమవుతుందని రాజకుమారులు, కోటీశ్వ రులు విడిది చేస్తుంటారు. తరువాత వచ్చిన ద్వీపము సమోస్. అయినా ఓడ అక్కడ నిలపలేదు. ఈ ఓడరేవు దగ్గరలోనే సముద్రములో విలీనమవుతున్న మియెన్డర్ నది ముఖద్వారం చూడవచ్చు. తరువాత రేవు మిలితే. ఈ రేవు ఎఫెసుకు ముప్పై మైళ్ళదూరంలో ఉంది. పౌలు అందరిని క్రిందకు దిగమన్నాడు. ఓడరేవులోనే ఉన్న సత్రంలో మూడు రోజులు మకాం. ఓడే ఇక్కడ మూడు

రోజులు ఆగుతుంది. ఓడ దిగగానే త్రోఫీమును, గాయిని గుఱ్ఱపు బగ్గీ మాట్లాడుకొని ఎఫెసుపట్టణానికి వెళ్ళి అక్కడి సంఘ పెద్దలను తీసుకొని రమ్మన్నాడు. మిలితే చిన్న పట్టణమైనా వ్యాపార కూడలి అయినందున ఓడలన్నీ ఇక్కడ సరుకు మార్పిడి చేస్తుంటాయి. ఆ రాత్రి లూకా వచ్చి తిమోతి ప్రక్కన కూర్చున్నాడు. తిమోతికి చాలా సంతోషమేసింది. ఎప్పుడూ పౌలుని అంటిపెట్టుకొని ఉండే లూకాతో ఈ వారం రోజులు మాట్లాడటానికి అస్సలు కుదర్లేదు.

"ఏమిటి విరామం లేకుండా ఉన్నారు?" అని ఆప్యాయంగా పలకరించాడు తిమోతి. "మీరు చాలా సరదగా, సంతోషంగా కలసిపోయారు. నేనెరిగినంత వరకు ఇంత మంచి స్నేహితులను చూడలేదు" అన్నాడు లూకా. "పౌలుగారు అస్సులో ఓడ ఎక్కినప్పటి నుండి మౌనంగా ఉన్నారు కదా! మా విషయం పట్టించుకోలేదు. ఎప్పుడూ కలసి ఉంటున్నారు కదా! అన్నాడు తిమోతి. ''అవును, రాస్తున్నాను" అన్నాడు లూకా. "ఆయన పత్రికలు నాతో వ్రాయించే వారే" అన్నాడు తిమోతి. ''పత్రికలు కాదు'' అన్నాడు పరధ్యానంగా ఏదో ఆలోచిస్తున్నట్లుగా లూకా. "మరేమిటి?" అన్నాడు తిమోతి. "చరిత్ర... అదే యేసు కథ. నీకు తెలుసుగా నేను యేసుకథ వ్రాస్తున్నాను. కొన్ని విషయాలు మేమిద్దరం చర్చిసస్తా. కొన్ని విషయాలు ఆయననడిగి వ్రాస్తున్నాను" అన్నాడు లూకా.

"త్రోయ నుండి చాలా ఆలోచించి ఒకరోజు ఈ విషయం ఆయనను అడిగాను. ఆయనేమో నేను ఒంటరిగా నడవలేదు అని అన్నాడు. మరి ఆయన ఎవరితో కలిసి నడిచారో చెప్పు" అన్నాడు తిమోతిని చూస్తూ... "ఎవరితో...." అన్నాడు ఆలోచిస్తూ తిమోతి.

''మనందరితో కలిసి ప్రయాణంలో ఆయన ఒంటరిగా ప్రభువుతో ఉండుట కష్టమని, ఒంటరిగా నడుస్తూ ఆయనలో అనేక విషయాలు ముచ్చటించా దన్నమాట" అన్నాడు లూకా. తిమోతి గుండె ఒక్కసారి ఆగి మరలా కొట్టుకో వటం ప్రారంభించింది. ప్రభువు సహవాసం కొరకు ముప్పై మైళ్ళ నడక పౌలుగారు కోరుకున్నాడన్న మాట అన్నప్పుడు పౌలు తిమోతి హృదయంలో క్రొత్తగా మెదిలాడు. దూరంగా ఎఫెసీ నుండి వస్తున్న బండ్లు కనిపించగానే అందరూ రేవుకు దూరంగా బాట ప్రక్కగా నిలుచున్నారు. ఆ ప్రక్కనే ఉన్న ఒక చెట్టు క్రింద అందరూ కూర్చున్నారు. కొంచెంసేపు పరామర్శలు అయిన తరువాత పౌలు వాక్యము చెప్పటం ప్రారంభించారు. ఒక గంట తరువాత ఆరాధన ముగిసింది. ఆఖరుసారి వీడ్కోలు చెప్పుచున్న వాని ముఖంవలె విషాద ఛాయలు ముఖంలో గోచరిస్తున్నాయి.

"నేను ఆసియాలో కాలుపెట్టిన రోజు నుండి ఎప్పుడూ మీమధ్య ఎలా నడుచుకొన్నానో మీరే ఎరుగుదురు. యూదుల కుట్రల వలన నాకు శోధనలు సంభవించినను కన్నీళ్ళు విడచుచు పూర్ణమైన వినయ భావంతో నేనెలా ప్రభువుని సేవిస్తున్నానో మీకే తెలుసు. ఇదిగో నేనిప్పుడు ఆత్మయందు బంధింపబడినవాడనై యెరూషలేము వెళ్ళుచున్నాను. అక్కడ నాకేమి సంభవించునో తెలీదు కాని బంధకములును, శ్రమలను నా కొరకు కాచుకొని ఉన్నాయని పరిశుద్ధాత్మ ప్రతి పట్టణములోను నాకు సాక్ష్యమిచ్చుచున్నాడని తెలియును. ఇదిగో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించుచుంటిని. మీలో ఎవరునూ ఇకమీదట నా ముఖం చూడరని నాకిప్పుడు తెలియును" అని అన్నాడు. ఎఫెసీయులందరూ లేచి నిలబడ్డారు. ఒకరిద్దరు ముందుకు రాబోతే పౌలు చెయ్యి పైకెత్తి వారించాడు. "ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకో వాలని, అన్ని విషయాలలో మీకు మాదిరి చూపానని" అన్నాడు. ఆ మాట చెబుతూనే మోకాళ్ళ మీద వంగుతూ అందరికీ సైగచేశాడు. అందరూ చిన్నగా మోకాళ్ళ మీద వంగారు. ఆయన ప్రార్ధన మొదలు పెట్టగానే ఎవరో చిన్నగా మూల్గటం మొదలు పెట్టారు. తర్వాత మరియొకరు అలా కొంచెంసేపటికి అందరూ పెద్దగా ఏడవటం మొదలు

పెట్టారు. ఆయన ప్రార్థన ముగించగానే అందరూ లేచి ఏడుస్తూ పౌలుని కౌగలించుకొని, ఆయన మెడమీద పడి ముద్దుపెట్టుకుంటూ ఏడవసాగారు. పౌలు ఒకరి తర్వాత ఒకరిని అందరినీ కౌగలించుకొని ఓడ వైపుగా బయల దేరాడు. ఓడలోని వారందరూ చూస్తున్నారు. వారికేమి అర్థంకాలేదు. ఎక్కడి నుండో మనుష్యులు వచ్చి ఓడలో ప్రయాణం చేస్తున్న వారితో ముచ్చటించి ఈ విధంగా ఏడుస్తూ సాగనంపటం, ఇటువంటి హృదయ విదారకమైన సన్నివేశం వారెన్నడును చూడలేదు.

అందరూ ఓడ ఎక్కిన తర్వాత తిమోతి ఎఫెసీయుల మధ్యన నిలిచిపోయాడు. మౌనంగా ఓడ మీద నిలుచున్న పౌలువైపు చూస్తున్నాడు. మనుష్యుల హృదయాలను ఈ విధంగా ఆకర్షించిన వ్యక్తి ఇంతకు ముందు ఎవరైనా ఈ భూమి మీద జన్మించారా? అని అనుకుంటుంటే గాయి ఓడ నుండి ఒడ్డున వేయబడిన చెక్కమీదుగా గబగబ దిగివచ్చి తిమోతి చెయ్యి పట్టుకున్నాడు. అప్పుడు అర్థమైంది తాను ఎఫెసీయులతో ఉన్నట్లుగా. "ఎఫెసులో ఉండిపోతావా?" అన్నాడు గాయి చిన్నగా. తిమోతి అటు ఇటు చూసి "ఊహు" అని ముందుకు నడచి చెక్క మీదకు ఎక్కడం ప్రారంభించాడు. ఓడ ఆ రాత్రంతా ప్రయాణంచేసి తెల్లవారేటప్పటికి కోసు అనే ఓడరేవు చేరింది. నిద్రలేచి ఓడపై భాగానికి వెళ్తే అక్కడ లూకా ఒక మోకు చుట్టమీద కూర్చుని సూర్యోదయం కొరకు ఎదురు చూస్తున్నాడు. తిమోతిని చూసి నవ్వి "చాలా రోజులుగా సూర్యోదయం చూడలేనంత దగ్గరలో భూమికి చేరువలో ప్రయాణం చేశాము. ఈ కోసు భూమికి దూరంగా ఉందికదా! ఇప్పుడు చూడు సూర్యోదయం తూర్పున" అన్నాడు కొంచెం ప్రక్కకు జరిగి.

"ఎంతసేపయింది మీరు వచ్చి" అన్నాడు తిమోతి.

లూకా అది పట్టించుకోకుండా "ఈ ద్వీపం పేరు హిప్పోక్రేడస్. ఈ ద్వీపానికి పిల్లల పాఠశాల చదువులో చాలా పలుకుబడి ఉంది. హిప్పోక్రేడస్ అనే పేరు గల గొప్ప వైద్యుడు ఈ ద్వీపంలో జన్మించాడు. అపిల్లస్ అనే గొప్ప చిత్రకారుని జన్మభూమి కూడా ఈ ద్వీపమే. అయితే దీని తర్వాత రాబోయే ద్వీపం రోదె. అక్కడ నువ్వు చాలా గొప్ప దృశాలు చూస్తావు" అన్నాడు.

"అవేంటి" అన్నాడు కుతూహలంగా తిమోతి.

"తొందరపడవద్దు, అవి చూసేటప్పుడు నీకే అర్థమవుతుంది. ఇప్పుడు చెపితే నీకు అర్థంకాదు. నీ ఊహకు అందవు" అన్నాడు అప్పుడే సముద్రంలో నుండి పైకి లేస్తున్న అగ్నిగోళం వైపు చూపిస్తూ. అదేరంగును సృష్టి అంతటి మీద విరజిల్లినట్లుగా ముదురు రోజారంగులోకి మారిపోయింది.

"తిమోతి" అన్న పిలుపు విని ఇద్దరూ వెనక్కి చూశారు. పౌలు నిశ్చలంగా తిమోతిని చూస్తున్నాడు. ఆయన కళ్ళు చిన్న సూర్యబింబాలుగా ఎర్రగా ఉన్నాయి. అవి చూసి లూకా గబగబ పౌలు దగ్గరకు వచ్చి "రాత్రంతా నిద్రపోలేదా? కళ్ళు చూడండి" అన్నాడు. పౌలు తిమోతినే చూస్తుండటం గమనించి మౌనంగా ఉండిపోయాడు.

మరలా "తిమోతి ఎఫెసీయులను చూశావా?" అని ఆగి తలవంచు కొని తిమోతి దగ్గరకు వచ్చి తలెత్తి తిమోతి కళ్ళలోకి చూస్తూ "నేను వెళ్ళిపోయిన తర్వాత కౄరమైన తోడేళ్ళు వారిలో ప్రవేశిస్తాయని నాకు తెలుసు. వారు మందను కనికరించరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు వారిలో నుండే బయలుదేరుతారు. కాబట్టి నేను మూడు సంవత్సరాలు రాత్రింబగళ్ళు కన్నీరు విడచుచు ప్రతి మనుష్యునికి మానక బుద్ధి చెప్పునది నీవు జ్ఞాపకము చేసికొని మెళకువగా ఉండి ఎఫెసును కాయి'' అని వెనుకకు తిరిగి క్రిందకు వెళ్ళ నారంభించాడు. లూకాగారు ఆయన వెంబడే నడుస్తున్నాడు. తిమోతి నిశ్చేష్టుడయ్యాడు.

పౌలు పలికిన మాటలలోని అంతరార్థం తనకు అర్థం కాలేదు. కాని పౌలు అనవసరంగా మాత్రం మాట్లాడలేదని తనకు తెలుసు. **(సశేషం)**



రెవ.డా॥ కె.జోసఫ్

# శాశ్వత రక్షణ

ఐగుప్తులోని ఇశ్రాయేలీయులవలె మనము కూడా మనలను రక్షించుకోలేని స్థితిలో వున్నామని జ్ఞాపకం చేసుకుందాము. దేవుడు తన వాక్యము ద్వారా మనలో విశ్వాసము కలిగించుట ద్వారా మనము తిరిగి జన్మించాము (1పేతు. 1:23) 'సత్య వాక్యము వలన మనలను తన సంకల్పము ప్రకారము కనెను' (యాకోబు 1:18) అని యాకోబు చెప్పుచున్నాడు. 'మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే (ఎఫెసీ. 2:8) మరియు 'దేవుని కృపావరము మన ప్రభువైన యేసుక్రీస్తునందు నిత్యజీవము' (రోమా 6:23).

ఇశ్రాయేలీయుల దేవుడే "నిన్ను కనిన దేవుడై యున్నాడు" (ద్వితీ 32:18) ఆ దేవుడే "జీవముతో కూడిన నిరీక్షణ కలుగునట్లు మనలను తిరిగి జన్మింపజేసినాడు" (1పేతు. 1:3). ఇశ్రాయేలీయుల నిరీక్షణ ఏమిటంటే వాగ్దాన భూమికి అనగా కానాను చేరుట, దానికి సాదృశ్యంగా ఇప్పటి క్రైస్తవుల నిరీక్షణ ఏమంటే రాబోవు యుగములో అనగా క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనలో తన రాజ్యము కొరకు వచ్చునప్పుడు ఆయనతో పునరుత్థానమును పొందుట (లూకా 20:34, ఫిలిప్పీ 3:10,11) పాఠకులు ముఖ్యంగా గమనించాల్సిన విషయము మొదట వెయ్యేండ్ల పరిపాలన, ఆ తరువాత నిత్యజీవములోనికి ప్రవేశించుట. ఈ సంగతులనుబట్టి, కేవలం హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం మాత్రమే కాక, హెబ్రీ పత్రిక యొక్క పూర్తి భావమమును మనము గ్రహించగలము. ఇశ్రాయేలీయుల అరణ్య సంచారము, వారు దేవునితో నడచుటకును, దేవుడు పరిశుద్ధుడైయున్నట్లు వారును పరిశుద్ధులుగా నుండుట నేర్చుకొనుటకు అని జ్ఞాపకముంచుకుందాము (లేవీ. 11:45). ఇది ఏ విధంగా సాధ్యము? ఇశ్రాయేలీయులు పూర్తిగా విమోచింపబడి, రక్షణ సంపూర్ణమైనప్పుడు మాత్రమే సాధ్యము. ఇది వారి నిత్య తీర్పును గురించి కాక వారు దేవునిని గూర్చి, దేవుని మార్గములను గూర్చి నేర్చుకొని దేవుడు వారికిచ్చిన వాగ్దాన భూమిని స్వాధీనపరచు కొనుటకును, శక్తిమంతులగుటకును అని గ్రహించాలి (ద్వితీ. 11:18-23) వారు దేవుని వాగ్దాన భూమిలో ప్రవేశించి, దేవుని ప్రజలై యుండి, భూమి మీదనున్న మానవాళికి ప్రతినిధులై అబ్రాహాముకు దేవుడు చేసిన వాగ్దానములను సమస్త జనాంగములకు తెచ్చుటకు కారణమైయున్నారు (ఆది. 12:1-3; 22:17,18) అదే విధంగా మనము కూడా తిరిగి జన్మించాము (యోహాను 3:6, యాకోబు 1:18, 1పేతురు 1:3,23) విమోచించబడినాము (ఎఫెసీ. 1:7, 1పేతు. 1:18) పవిత్ర పరచబడినాము (1కొరింథీ 1:30,31; హెబ్రీ 10:10) దేవుని కొరకు ప్రత్యేకించబడినాము. ఆయన వాక్యము మనకనుగ్రహించ బడినది (కొరింథి 6:17; 12,13) మరియు మనము ఈ లోకము అను అరణ్యములో దేవుని గూర్చి తెలుసుకొనుటకు, క్రీస్తును అనుసరించుట (మత్తయి 11:29,30; యోహాను 8:12; ప్రకటన 14:4) ద్వారా ఈ లోకములో ఆయనకు సాక్షులుగా జీవించుటకును రానైయున్న ఆయన రాజ్యములో ఆయనతో కూడా ఏలుటకును దేవుడు మనలను ఏర్పరచుకున్నాడు.

హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం వరకు వున్న ముఖ్య విషయాల్ని ఒకసారి పరీక్షించుకుందాం. మొదటి అధ్యాయము

యేసుక్రీస్తు భూమి మీద జన్మించక మునుపు (హెబ్రీ. 1:1,2) దేవదూతల ద్వారాను, నానా విధములుగా మాట్లాడిన దేవుని కుమారుని యొక్క అత్యున్నత గొప్పతనాన్ని, ఆయన వాక్యాన్ని వివరిస్తున్నది. ఈ విషయం యేసుక్రీస్తు తన ముగ్గురు శిష్యుల యెదుట కొండపై రూపాంతరము ఈ విషయాన్ని వివరిస్తున్నది. ఏలియా, మోషేలు ప్రత్యక్షమైనారు. పేతురు ముగ్గురికీ మూడు నివాసములు ఏర్పాటు చేస్తానని అనగా ముగ్గురిని సమానంగా ఎంచి చెబుతుండగా అతని మాటలను ఆటంక పరుస్తూ పరలోకము నుండి ఒక స్వరము 'ఈయన యందు నేనానందించు నా ప్రియ కుమారుడు. ఈయన మాట వినుడు' అని చెప్పుచున్నది. అంటే యేసే ఘనుడని అర్థం (మత్తయి 17:5) నిజముగా క్రీస్తు సృష్టికర్తయై యుండి, దేవుని ఉద్దేశమును నెరవేర్చుటలో సృష్టియంతటిని వినియోగించువాడు. ఆయన దేవదూతల కంటెను, శక్తి, బలము గల గొప్పవాడై యున్నాడు (2పేతు. 2:11) మరియు రక్షణయను స్వాస్థ్యమును పొందబోవు వారికి పరిచారకులైన దేవదూతల కంటెను గొప్పవాడు (హెబ్రీ. 1:14) ఇక్కడ పొందబోవు (వారసులు) అను మాట ఇప్పటికే పొందిన రక్షణను గూర్చి మాత్రమే కాక, రాబోవు కాలములో పొందబోవు వాటిని గూర్చి కూడ తెలియజేయుచున్నది (పేతు. 1:4,5). మొదటి అధ్యాయములో ఆయన మహిమ యొక్క తేజస్సును, తత్వము యొక్క మూర్తిమంతమునై యుండి మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచూ, దేవతల కంటెను, ప్రధానుల కంటెను శ్రేష్ఠమైన నామమును పొంది, వారికంటెను శ్రేష్ఠుడై, దేవుని కుడి పార్శ్వమున ఉన్నట్లుగా తెలియపరచుచున్నది.

రెండవ అధ్యాయము పాతనిబంధనలో అరణ్య ప్రదేశంలో దేవదూతల ద్వారా దేవుని మాటకు లోబడిన ఇశ్రాయేలీయుల కంటే దేవుని కుమారుని మాట వినువారు మరి ఎక్కువ ఉత్తరవాదులైయున్నారని విశదపరచుచున్నది. 'ఇంతగొప్ప రక్షణ' అనునది ఉచితంగా ఇవ్వబడిన నిత్యజీవమును గూర్చి మాట్లాడుట లేదు కాని, ఇశ్రాయేలీయులకు వాగ్దానము చేయబడిన కానాను దేశమును గూర్చి వ్రాయబడినది. ఈ కానాను దేశ ప్రవేశము నేటి విశ్వాసులకు వెయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించుటకు సాదృశ్యమైయున్నది. కాబట్టి ఇందులో ఉన్న శిక్షలు నిత్యజీవములో జరిగేవి కావు. వెయ్యేండ్ల పరిపాలనలో జరిగేవని గమనించండి. ఇది చాలా ముఖ్యం. 5వ వచనము యొక్క భావము ఎందుకు మనము దేవుని కుమారుని మాటలయందు లక్ష్యముంచవలెనో (1వ వచనము) తెలియజేయుచూ హెబ్రీ పత్రిక యొక్క సంపూర్ణ భావమును తెలియజేయుచున్నది'. మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును (వెయ్యేండ్ల పరిపాలన) ఆయన దూతలకు లోబరచలేదు. (5వ వచనము) నేటి యుగములో దేవదూతలు దేవుని ప్రభుత్వములో తీర్పు తీర్చువారై యున్నారు. తుదకు దేవుని మీద తిరుగుబాటు చేసి, అపవాదిని అనుసరించిన దేవదూతలు కూడా యిప్పటికిని అంధకారములోనే ఉన్నారని దానియేలు 10వ అధ్యాయం తెలియజేయుచున్నది.

ప్రస్తుత దేవదూతలు ఈ యుగంలో మానవుల కంటే శక్తిగలవారై యున్నారు. (1పేతురు 2:10,11, యూదా8,9) అయితే రాబోవు యుగములో 'పరిశుద్ధులు ఈ ప్రపంచమునకు తీర్పు తీరుస్తారు' మరియు 'మనము దేవదూతలకు తీర్పు తీరుస్తాము' (1కొరింథీ. 6:23) మనము మాటలాడుచున్న ఈ రాబోవు లోకము వెయ్యేండ్ల పరిపాలనను గూర్చియే గాని, నిత్యజీవమును గూర్చి కాదు. 2వ అధ్యాయము ఆది. 1:26, 27లో దేవుని స్వరూపములో, దేవుని పోలికలో సృష్టించబడుట మానవుని గూర్చి దేవుని ఉద్దేశమును తెలియజేయుచున్నది.

**(సశేషం)**

**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# యోకెబెదు



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

యోకెబెదు పేరు పరిశుద్ధ గ్రంథంలో రెండుసార్లు మాత్రమే వుంది. (నిర్గమ 6:20, సంఖ్య 26:59) యొకెబెదు లేవి కుమార్తె. ఆమె భర్తపేరు అమ్రాము. ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెర నుండి విడిపించి నడిపించిన గొప్ప నాయకుడైన మోషేకు తల్లి యోకెబెదు. ఆమెకు మోషే కంటే ముందుగా మిర్యాము అను ఒక కుమార్తె, అహరోను అను ఒక కుమారుడు ఉన్నారు. ఆమె మోషేను కనిన దినాల్లో ఫరో కఠినమైన శాసనం ఒకటి అమల్లో వుంది. అది హెబ్రీ స్త్రీలకు పుట్టిన ప్రతి మగపిల్లను చంపాలనే ఆజ్ఞ (నిర్గమ 1:16).

మంత్రసానులైన షిఫ్రా, పూయా దేవునికి భయపడి పుట్టిన మగ శిశువులను బ్రతుకనియ్యగా హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నదిలో పార వేయమనే మరొక ఆజ్ఞ ఇవ్వబడింది (నిర్గమ 1:22). అప్పుడే, ఆ భయంకర మైన కాలంలోనే యోకెబెదుకు మోషే పుట్టాడు.

యోకెబెదు ఈ భయంకరమైన పరిస్థితిలో తన చిన్న కుమారుని కొరకు ఎన్ని కష్టాలు పడిందో ఊహించ దం కష్టం. సైనికుల కంటబడ్డ చంటిబిడ్డని తల్లుల చేతుల్లో నుండి బలవంతంగా లాక్కొని చంపుతుంటే, నరుకుతుంటే చిన్న బిడ్డల ఏడుపులూ, తల్లుల ఆక్రందనలూ వింటూ గడిపిన భయంకర క్షణాల్లో తన బిడ్డ ప్రాణం కాపాడు కోవడానికి ఆమె చేసిన ప్రయత్నాలెన్నో వుండి వుంటాయి. సామానుల గదుల్లోను, వంట యింటి గిన్నెల్లోను దాచి పెట్టిందేమో! నిద్రలేని రాత్రులెన్ని గడిపిందో! రేయి మొదటి జామునే (విలాప 2:17) కాక రేయంతా మేల్కొని ప్రార్థించిందేమో! మూడు నెలలకే గొంతు పెంచిన తన కొడుకుని ఇక దాచిపెట్టలేని పరిస్థితిలో దేవుని మీద సంపూర్తిగా భారంపెట్టి, విశ్వాసంతో ఒక జమ్ముపెట్టె తీసుకొని దానికి జిగట మన్నును, కీలును పూసి అందులో ఆ పిల్లవానిని పెట్టి ఏటి ఒడ్డున జమ్ములో దానిని వుంచింది. (నిర్గ 2:3) ఏమి జరుగుతుందో చూడ్డానికి వాని అక్క మిర్యామును అక్కడ ఉంచింది. యోకెబెదు నిరంతర ప్రార్థన, ధృడమైన విశ్వాసం, ధైర్యం ఈ సాహసానికి ముందడుగు వేయించింది. ఎవరైనా చూసి అక్కడే చంపేస్తారేమో అనే సందేహం, భయాందోళనలు ఆమెను బాధ పెట్టలేదేమో! ఆమె విశ్వాస సహితమైన ప్రార్థనలే ఆమెకు బలం. అందుకే అంత ధైర్యంగా తన ముద్దుల కుమారుని నీళ్ళల్లో వదిలేయగలిగింది. ఆమె ప్రార్థనలు ఫలించి, ఆమె విశ్వాసం బలపడి ఆ కుమారుడు ఫరో కుమార్తె అయిన యువరాణి కంటిలోపడ్డాడు. అంతేకాదు "హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా" అని మిర్యాము అడిగినపుడు తన తల్లినే పిలుచు కొని వచ్చింది. యోకెబెదుకు ఆ బిడ్డను అప్పగించి, "నా కొరకు ఈ బిడ్డను పాలిచ్చి పెంచు" అని ఆ యువరాణి అన్నప్పుడు తనే ఆ బిడ్డకు తల్లినని తెలియకుండా జాగ్రత్త పడి తన కుమారుని తన కౌగిట్లో చేర్చుకుంది.

అమితానందంతో తన బిడ్డను తన గుండెలకు హత్తుకొని ఇంటికి తీసుకొనిపోయి ఉండవచ్చు. తను నమ్మిన దేవుడు నమ్మదగినవాడని, ఆయనను నమ్మినవారిని ఎన్నడు సిగ్గుపరచడని అనుభవపూర్వకంగా తెలుసుకున్న ఆ తల్లి ఎంతో ఆనందంతో దేవుని స్తుతించి వుండవచ్చు.

ప్రార్థించి సాధించిన తల్లి విశ్వాస జీవితం అహరోను, మిర్యాములు చూస్తూనే ఉన్నారు. అప్పటికి మిర్యాముకు ఏడు సంవత్సరాలు అహరోనుకు మూడు సంవత్సరాలని ఇతర గ్రంథాల నుండి తెలుసుకోవచ్చు. అంత చిన్న వయసు నుండే తల్లినుండి నేర్చుకున్న పాఠాలు వారిలో బాగా హత్తుకొని పోయాయి. ఇప్పుడు మోషే కూడా తల్లి ఒడికే చేరి ఉగ్గుపాలతోనే విశ్వాస పాఠాలు నేర్చుకుంటు న్నాడు. ఏ తల్లి అయినా తన బిడ్డలకు తనలోని గుణ గణాలనే నూరిపోయగలదు. అవి మాత్రమే వారిలో ఇమిడి పోగలవు. అంతకంటే అధికంగా ఆమె ఏమీ చేయలేదు. యోకెబెదు అదే చేయగలిగింది. అంత మంచి గుణాలు కలిగిన తల్లిని కలిగి ఉండడం ఆ బిడ్డలకు ఎంత ఆశీర్వాద కరం! ఆమె లోని విశ్వాసం, ప్రేమ, పట్టుదల, ధైర్యం, ఓర్పు, చురుకుదనం చిన్నతనం నుండే బిడ్డలు నేర్చుకుంటూ వున్నారు.

అందుకే వారు ముగ్గురూ దేవుని సేవకులైనారు. ఎవరో ఒకరిని దేవుని సేవకు ఇవ్వాలని ఆమె తలంచలేదు. తన బిడ్డలు ముగ్గురూ ఆయన సేవకే అంకితమగునట్లు సంపూర్ణ సమర్పణ కలిగినవారుగా వుండునట్లు తన నడవడినే సరిచేసుకుంది. దేవుడే వారి విశ్వాస సమర్పణలను చూచి ఏర్పాటు చేసుకొన్నాడు. “మిమ్మును నడిపించుటకై మోషే, అహరోను మిర్యాములను పంపించితిని”, మీకా 6:4లో చెప్తున్నాడు. జమ్ము పెట్టెలో దొరికిన బిడ్డను చూచి వీడు హెబ్రీయులలో ఒకడని ఫరో కుమార్తె చెప్పగానే (2:6) నీకొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్ళి హెబ్రీస్త్రీలలో ఒక దానిని పిలుచుకొని వత్తునా? (2:7) అని యువరాణితో ఏడేళ్ళ మిర్యాము అడగడం విచిత్రంగానే ఉంది.

అది ఆమెకు తల్లి ద్వారా వచ్చిన ధైర్యమూ, విశ్వాసమూ ఇశ్రాయేలీయులను నడిపించుటలో మోషే, అహరోనులకు ఎంతో సహాయకారిగా, ప్రవక్తిగా ఉండి తంబురను, చేతపట్టుకొని స్త్రీలందరు తంబురతోను నాట్యముతోను, పాటలుపాడుచు నడిపించిన స్త్రీ మిర్యాము (నిర్గ 15:20). తన ప్రజలను శత్రువుల నుండి రక్షించి సముద్రమును పాయలుగా చేసి ఆరిననేలపై నడిపించిన దేవుని స్తుతించి ఘనపరచింది - ఇంత భక్తి, విశ్వాసమూ, త్యాగమూ తల్లి వలన అలవడిన వనుటలో సందేహం ఏముంది?

ఇశ్రాయేలీయులను నడిపించిన గొప్ప నాయకుడు మోషే! అయినా మోషే నత్తివాడైనందున అహరోను మోషే నోటికి నోరుగా నుండి మోషేకు బదులుగా జనులతో మాటలాడి వారిని నడిపించాడు.

“నేను నీ నోటికి, అతని నోటికి తోడైయుండి మీరు చేయవలసిన దానిని బోధింతును” అని యెహోవా సెల విచ్చెను (నిర్గమ 4:15).

యెహోవా - మోషేను ఎదుర్కొనుటకు అరణ్యము లోనికి వెళ్ళుమని అహరోనుతోచెప్పగా అతడు వెళ్ళి దేవుని పర్వతమందు అతని కలుసుకొని అతని ముద్దు పెట్టుకొనెను (4:27).

అపుడు మోషే యెహోవా చెప్పినదంతయు అహరోనుకు చెప్పాడు. అహరోను కర్రను పడవేయగానే అది సర్ప మాయెను (నిర్గ 7:10).

అహరోను ఐగుప్తు జలములమీద తనచెయ్యి చాపెను. అప్పుడు కప్పలు ఎక్కి వచ్చి ఐగుప్తు దేశమును కప్పెను (8:6).

ఈలాగు చాలా అద్భుతాలు అహరోను ద్వారానే జరిగాయి. కోరహు, దాతాను, అబీరాములు అహరోను యాజకత్వానికి వ్యతికేరముగా మాట్లాడినపుడు యెహోవా అహరోను యాజకత్వమును స్థిరపరిచాడు. దానికి సూచనగా అహరోను కర్ర చిగిర్చి, పువ్వులు పూచి, బాదము పండ్లు గలదాయెను. అది శాసనముల యెదుట నుంచబడింది (హెబ్రి 9:4). చిగురించిన అహరోను చేతికర్ర మందస ములో నుంచబడినట్లు కనబడుతూ ఉంది. ఇంతగా దేవుడు ఏర్పరచుకొనిన అహరోను భక్తి విశ్వాసములు చిన్నతనము నుండి తన తల్లి దగ్గరనుండి నేర్చుకొనినవే!

ఇక మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెర నుండి విడిపించి వాగ్దాన భూమిలోనికి నడిపించాడు. ఇశ్రాయేలీ

**మిగితాది 12వ పేజీలో**



బ్రదర్ కె.సామ్రాట్

**17**

# మదర్‌తెరీసా

1958వ సంవత్సరానికి మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సిస్టర్స్ సంఖ్య 86కి చేరింది. శిశుభవన్‌లో వందమంది పిల్లలను సంరక్షిస్తున్నారు. కాళీఘాట్ హోమ్ ఫర్ డయింగ్‌లో వంద మందికి సేవ చేస్తున్నారు. ఎవరైతే చనిపోయే స్థితిలో అక్కడకు తేబడ్డారో వాళ్ళు తేరుకుని, స్వస్థత పొంది వెనక్కి పోయిన వారు ప్రతి సంవత్సరం సగమైనా ఉంటారు. సిస్టర్స్ పద్నాలుగు స్కూల్సులో వందలమంది పిల్లలకు చదువు చెబుతున్నరు. కలకత్తా కార్పోరేషన్ వారు మదర్ తెరీసా సేవ వెనుక గట్టి సహకారం అందిస్తున్నారు. ఏదైనా ప్రాంతంలో వందమంది పిల్లలున్నారంటే వారికి ఒక అద్దె భవనం, కావలసిన బ్లాక్‌బోర్డ్స్, చాక్‌పీసెస్ తగినన్ని అందిస్తున్నారు. అవసరమైన చోట మంచినీటి నాళాలు వేయడం వలన రక్షిత మంచి నీరు ఆ ప్రాంతంలో అందించబడుతుంది. చెరువులలో నిలవున్న నీటి వలన కలిగే జబ్బులు తగ్గుతున్నాయి. చంటిబిడ్డలు, పిల్లలు, తల్లులు, కుష్ఠువ్యాధి గ్రస్తులు వీరందరికి పౌష్ఠికాహారమైన పాలు సరఫరా చేయబడుతుంది. మొబైల్ లెప్రసీ క్లినిక్ ద్వారా వెయ్యికి పైబడి కుష్ఠురోగులకు చికిత్స చేస్తున్నారు. కలకత్తానగర శివారు ప్రాంతమైన తితాఘర్‌లో కుష్ఠురోగులకు పెద్ద డిస్పెన్సరీ ప్రారంభించాలని ప్రయత్నాలు మొదలయ్యాయి.

మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ ప్రారంభించి పది సంవత్సరాలు కావస్తుంది. ఈ సంస్థ నిరుపేదలైన వారికి వారి బలీయమైన ప్రేమ పంచిపెడుతున్నట్లు నిరూపించ బడిందా? కలకత్తా ఆర్చ్ బిషప్‌గారు ఈ సంస్థ సేవా గృహాలను బయట కూడా స్థాపించాలని కోరుకుంటున్నారా? అని మదర్ తెరీసాను అడిగినప్పుడు దేవునికే తెలుసు అని వినమ్రతతో జవాబిచ్చారు. యేసుప్రభువు వైపే చూస్తు ఆయన చిత్తానికి లోబడి ముందుకు వెళ్ళుటయే ఆమె వినమ్రత.

1939 సం॥ నుండి రోమన్ క్యాథలిక్స్‌కు కావలి వానిగా ఉన్న పయస్×॥ పోప్‌గారు అక్టోబర్ 1958లో మరణించారు. ఆయన స్థానంలో వైనెస్ ఆర్చ్ బిషప్‌గారైన కార్డినల్ ఏంజిలో రోంకాలిగారు పోప్ అయినారు. ఆయన డెబ్భైఆరు సం॥ల వయసులో ఏమి చేస్తారు ఒక నామకార్ధ పోప్‌గా ఉంటారా? అని అయిదు పది సంవత్సరాలు ఉంటాడేమో, ఈ అయిదు పది సంవత్సరాలు ఏమి జరిగేది ఉండదని అందరూ అను కుంటున్నారు. పోప్‌జాన్××॥గా ఆయనకు పేరు పెట్టు కున్నారు. ఆర్చ్‌బిషప్ పెరియర్‌గారు అప్పటికి 83 సం॥ల వయస్సులో పోప్‌జాన్××॥ ఏమీ చేయలేదని అనుకోవద్దు. దేవుడు ఆయన ద్వారా మాట్లాడతారు. అది పెరియర్‌గారి విశ్వాసము. 1959లో ఆర్చ్‌బిషప్‌గారు మదర్ తెరీసాను పిలిచి, మదర్ మీ సంస్థలో వందమంది సిస్టర్స్ ఉన్నాగాని ఇంకా సంస్థకు పది సంవత్సరాలు నిండలేదు. ముందు ముందు కలకత్తా బయట ఒకటి రెండు స్థలాల్లో విస్తరించడానికిగల అవకాశాన్ని పరిశీలించండని చెప్పారు. అందుకు మదర్ తెరీసా ఛోటా నాగ్‌పూర్‌కు రైలు ఎక్కారు. నోవాతౌలి, మహో దమ్ ప్రాంతాలకు పారిష్ ప్రీస్ట్‌గా ఉన్న ఫాదర్ హ్యారిసన్‌గారు మదర్ తెరీసా సేవను పెంపొందించడానికి నిర్విరామ కృషి సలిపినారు. ఒకేసారి పదిమంది హిందీ మాట్లాడే అభ్యర్ధులను మదర్ తెరీసా సేవకు పంపించారు. ఆర్చ్ బిషప్ పెరియర్‌గారు 1960లో పదవీ విరమణ చేస్తున్నారు. 85 సం॥ల వయసు వరకు ప్రభువు సేవలో కొనసాగడం దేవుడు కల్పించిన సదావకాశం. మదర్ తెరీసా సేవ ఎలా ముందుకు సాగాలో

ఆర్చ్ బిషప్ పెరియర్‌గారు ముందుగా దృష్టించి ఆమెకు సలహాలిచ్చే వారు. ఆమె సేవపట్ల ఆయనకున్న మక్కువ ఎంత గొప్పదో గదా అని మదర్ తెరీసా రైలు ప్రయాణంలో గుర్తు చేసుకున్నారు. కలకత్తా ఆర్చ్ బిషప్ పరిధి దాటి వేరే ప్రాంతంలో మదర్ తెరీసా పేదల సేవను అభిలషించే బిషప్ గారి నుండి యోచన వస్తే మదర్ స్వయంగా వెళ్ళి అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుంటారు. మొదటగా తన సిస్టర్స్ కడు బీదలైన వారికి మాత్రమే సేవ చేయడానికి అవకాశము ఉన్నదా అని చూస్తారు. రెండవదిగా తన సిస్టర్స్ పనిభారంతో ప్రార్ధించుకునే సమయం లేనివారిగా ఉండకూడదు. అంటే ప్రార్ధనకు మొదటిస్థానము మూడవదిగా ఒక ప్రీస్టు దృఢమైన విశ్వాసముతో కూడిన సద్గుణ సుశీలుడు సన్మార్గుడై, తన సిస్టర్స్‌కు ఆత్మ బలముతో ఆరాధన యధావిది గా జరిగించు లాగున ఏర్పాటు ఉండాలి. ఆఖరుగా ఆ సేవా గృహాన్ని నడిపించుటకు కనీసం ఆరుగురు సిస్టర్స్ తన వద్ద నుండి వెళ్ళుటకు ఉండాలి. ఇవన్నీ అనుకూలించినపుడు మాత్రమే ఆ ప్రాంతంలో సేవా గృహం ప్రారంభించబడుతుంది. ఛోటా నాగ్‌పూర్‌లో మొట్టమొదటి సేవాగృహం కలకత్తా ఆర్చ్‌బిషప్ పరిధి వెలుపల ప్రారంభించబడింది.

పోప్‌పాల్××IIIగారు మూడు అంశాలను విస్తృత పరిచేందుకు మహా వాటికన్ సభను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవి 1) ఆత్మ సంబంధమైన చేతనత్వము, 2) క్రైస్తవ ఐక్యత 3) ప్రపంచశాంతి. చరిత్రలో మొదటిసారి దగ్గర దగ్గర మూడువేలమంది బిషప్స్ అందులోను ఎక్కువమంది యూరపు ఖండము బయట నుండి వారి వారి సొంత ప్రాంతా లకు బిషప్‌గా చేస్తున్నవారు ఈ సభకు హాజరు అవుతున్నట్లు ఫాదర్ వాన్ ఎగ్జిమ్‌గారు మదర్ తెరీసాకు చెప్పారు. వందల మంది క్యాథలిక్ వేదాంత పండితులు, క్యాథలిక్స్ కాని వారిని కూడా ఈ సభకు వచ్చి పాల్గొనాలని ఆహ్వానం పంపారు. దేవుని సేవకుడైన పోప్ ముసలితనంలో ఏమీ చేయలేడని వదంతిని ప్రక్కనపెట్టి ఆర్చ్ బిషప్ పెరియార్‌గారు చెప్పినట్లు దేవుడు పోప్ పాల్××IIIగారి ద్వారా తన పని చేయించు కుంటాడనేది మదర్ తెరీసా గుర్తు చేసికొని సంతోషించారు.

1950 సం|| నుండి పది సంవత్సరాలలో భారతదేశం లోని అనేక మార్పులను మదర్ తెరీసా గమనిస్తున్నారు. ముస్లీంలు తమకు ఇష్టమున్నా లేకున్నా పాకిస్తాన్ విడిపోయిన తర్వాత జవహర్‌లాల్ నెహ్రూగారి నేతృత్వంలో భారతీయ రాజ్యాంగం 26, జనవరి 1950న ఆచరణలోకి వచ్చింది. గణతంత్రరాజ్యంగా భారతదేశం ఆ రోజున ఆవిర్భవించింది. కొత్త రాజ్యాంగంలో అంటరానితనం పాటించటం నేరమని చేర్చారు. లింగబేధం లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించారు. దేవుని దయతో పేద వారు కూడా అందరితో సమానంగా దేశ పరిపాలనలో తమ వంతు పాత్రను పోషించ డానికి వారికి ఓటు హక్కు ఇవ్వబడింది. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రి అయ్యారు. బ్రిటీష్‌రాజు నుండి స్వతంత్ర భారతదేశము యొక్క దిశను నిర్ధారించే బాధ్యత ప్రధాన మంత్రిపై ఉంచాడు. మొదటి సంవత్సరమే దక్షిణాన కరువు, అస్సాంలో భూకంపం, వరదలు సంభవించాయి. ఆనాటి ప్రపంచ ఉద్రిక్తలలో ఉన్న కమ్యూనిస్టులకు వెస్టర్న్ డెమాక్రసీస్ అగ్రరాజ్య పోరులో భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా ఉండుట వలన రష్యా నుండి, అమెరికా నుండి సహాయం వచ్చింది. కాని కమ్యూనిస్టు చైనా నుండి సరిహద్దు వివాదంతో ఉద్రిక్తలు వస్తూనే ఉన్నాయి. వీటన్నిటికి ఎదురు నిలిచి మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ తన సేవా నిరతితో ముందుకు వెళ్తూ ఉంది. అదే యేసుప్రభువు ప్రేమ లోకానికి విస్తృతం చేయుట.

1960లో రాంచీలో క్రొత్త సేవా గృహాన్ని ప్రారంభిం చారు. సిస్టర్స్ వారి సామానుతో బయలుదేరే ముందు పాటలు పాడి ప్రార్ధనలు చేశారు. మదర్ తెరీసా తన ప్రత్యేక ప్రార్ధనలు ముగించి సేర్దా రైల్వేస్టేషను నుండి వారికి వీడ్కోలు చెప్పారు. ఆ సంవత్సరం అది మొదటి యత్నము. యేసుప్రభువు జన్మతో మేరీమాత ప్రపంచాన్ని సంతోషాన్ని తెచ్చినట్లు, ఈ సిస్టర్స్ యేసుప్రభువు ప్రేమను తోడుకొని పేదవారి జీవితాల్లో సంతోషాన్ని నింపడానికి బయలుదేరారు. అదే సంవత్సరం ఢిల్లీ, ఆగ్రా, ఝాన్సీలో మదర్ సేవాగృహాలను ప్రారంభించారు.

**మిగితాది 19వ పేజీలో**

**9వ పేజీ తరువాయి....**

యుల సణుగులు, విసుగులు సహించి దేవునితో ముఖా ముఖిగా మాట్లాడుచు దేవుని చిత్త ప్రకారం వారిని సంతృప్తి పరుస్తూ నడిపించాడు. **యెహోవా ఇల్లంతటిలో నమ్మకమైన వాడని** (సంఖ్యా 2:7) యెహోవాయే సెల విచ్చెను. యెహోవా అతనితో ముఖాముఖిగా మాట్లాడి దేవుని మహిమను చూచినవాడు. **మోషే భూమిమీదనున్న వారందరిలో సాత్వికుడు** యెహోవా ఆయనను గూర్చి సెలవిచ్చాడు. (సంఖ్యా. 12:3) ఇతడు మొదటే అన్యాయాన్ని సహించలేని జాలిగుండె గలిగి పొరుగువారు పోట్లాడు కోవడం చూడలేకపోయాడు. (నిర్గమ. 2:11) మిద్యాను యాజకుని కుమార్తెలు మందకు నీళ్ళుపెట్టాలని నీళ్ళు చేది తొట్లను నింపుకుంటూ వుంటే మందకాపరులు వచ్చి వారిని తోలివేశారు. అప్పుడు మోషే లేచి వారికి సహాయము చేశాడు. (నిర్గమ. 2:16,17).

అతని విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనముకంటే క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొని, అల్ప కాలము పాపభోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించాడు (హెబ్రీ. 11:24-29). ఎర్రసముద్రమును పాయలుగాచేసి ఆరిన నేలపై ఇశ్రాయేలీయులను నడిపించాడు. దేవునితో మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలను చేయగలిగాడు. బండ నుండి నీళ్ళు, ఆకాశమునుండి మన్నాను కురిపించాడు. ఇన్ని అద్భుతాలను చేయగలిగిన భక్తి విశ్వాసాలు మోషేకు తన తల్లినుండి ప్రాప్తించినవే కదా!

ఇలాంటి గొప్ప వనితలను గూర్చి వాక్యములో వ్రాయబడి యుండగా మనము వాటిని పఠించి, ధ్యానించి అనుస రించడం ఎంతో ప్రాముఖ్యం. యోకెబెదు బిడ్డలు ముగ్గురూ దేవుని సేవలోనే ఉండగలిగే ఆశ, ఆసక్తి - తల్లి విశ్వాస ప్రార్థనా జీవితమే అని మనకు బాగా తెలుస్తూవుంది. యోకెబెదు లాంటి జ్ఞానమూ, చురుకుదనమూ, ధైర్యమూ, విశ్వాసమూ, ప్రార్థనా జీవితము అనుగ్రహించుటన్లు పరిశుద్ధాత్మ దేవుడు ప్రతి తల్లికీ సహాయము చేయునుగాక!

# నూతన సృష్టి

ఈ లోక సంబంధంగా ప్రతి దాంట్లోను క్రొత్తదనాన్ని కోరుకొనే మనిషి, ఆత్మీయంగా మాత్రం క్రొత్తదనాన్ని కోరు కోవడం లేదు. అదే పాత పాప జీవితంలోనే ఉంటున్నాడు. నూతన సంవత్సరం ఏదో క్రొత్తగా కనబడాలనుకున్నా మరుసటి రోజు నుండే పాత జీవితంలోకి వెళ్లిపోతారు. సూర్యుని క్రింద నూతనమైనదేదియు లేదు అని రాజైన సొలొమోను ప్రసంగి గ్రంథంలో చెప్పాడు. జనవరి 1 నూతన సంవత్సరం అని ఎందుకు అనుకోవాలి? ఇది మనుష్యులు వారికోసం ఏర్పాటు చేసుకున్నది కదా! ఇంగ్లీషు సంవత్సరాది అని, తెలుగు సంవత్సరాది అని, తమిళ సంవత్సరాది అని సంవత్సర ప్రారంభాలు ఒక్కో జాతి మధ్య ఒక్కోవిధంగా ఉన్నాయి. భూమి సూర్యుడి చూట్టూ తిరగటం ప్రారంభించిన దగ్గర్నుండి (స్థలము నుండి) మరలా అక్కడికి చేరుకున్నప్పుడే 365 రోజులు ముగుస్తాయి. అది దేవుడికి మాత్రమే తెలుసు. ఒక గ్రహం ఇంకొక గ్రహం చుట్టూ తిరగటం ముగియగానే మనం పండుగ చేసుకొనే పనైతే ప్రతి నెలా మనం పండగ చేసుకోవాలి. ఎందుకంటే చంద్రుడు భూమి చుట్టూ తిరగటానికి ఒక నెల పడుతుంది కదా! ఇంకా చెప్పాలంటే భూమి తన చుట్టూ తాను తిరుగుతుంది కాబట్టి ప్రతిరోజూ నూతనమైనదే కదా! కాబట్టి మనిషి తన సౌలభ్యం కోసం, తన సంతోషం కోసం సృష్టించుకున్న వాటితో దేవునికి ఏమి సంబంధం ఉండదు. దేవుని దృష్టిలో ప్రతిరోజూ నూతనమైనదే. ఎవడైనను క్రీసునందున్న యెడల వాడు మాత్రమే నూతన సృష్టి. నూతనమనేది అలాంటి వారికే వర్తిస్తుంది. ఆమేన్. **"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను;" 2కొరింథీ. 5:17**



# దేవుడు - సిరి



మత్తయి సువార్త 24వ అధ్యాయం మొదలు యేసుప్రభువు యుగాంతమును గూర్చి మాట్లాడుతూ, మొదట ఆయన రాకడ గురించి, అంత్య క్రీస్తును గురించి, వదంతులను గురించి, నమ్మకమైన వాడును బుద్ధిమంతుడైన దాసుడెవడు? అని అడిగాడు. తరువాత దివిటీలు పట్టుకొని పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యలను గురించి తరువాత దేశాంతరము వెళ్తూ తన దాసులకు తన ఆస్తిని పంచి ఇచ్చిన ఒక మనుష్యుని గురించి చెప్పిన తర్వాత మనుష్య కుమారుడు అంటే యేసుప్రభువే స్వయముగా తన మహిమతో దిగివచ్చి మహిమగల సింహాసనము మీద కూర్చుండి –

ప్రపంచము పుట్టినది మొదలుకొని ఇంతవరకు భూమిమీద నివశించి యుండిన మానవాళిని లింగబేధము లేకుండా ఒకచోట పోగుచేసి నీతిమంతులను... అన్నాడు. అబ్రాహాము తన ఏకైక కుమారుని బలి ఇచ్చేటప్పుడు నమ్మాడు కనుక అతను నీతిమంతునిగా లెక్కించబడ్డాడు. ఇక్కడ అయితే మన పొరుగువానితో మనకు కలిగివున్న సంబంధాలను బట్టి నీతిమంతులముగా తీర్చబడి పరలోక రాజ్యములో ప్రవేశిస్తున్నాము.

సాటిమనిషిని వారి అవసరాలలో మనం ఆదుకొనిన విధమునుబట్టి మనం ఇతరులకు చేసే సహాయం వెనుక మన హృదయం ఏ రీతిలో ఉన్నదో దానిని దేవుడు ఎరుగును. నీతిమంతులుగా తీర్చబడిన మనం దేవుని పేరుమీద ఇతరుల కష్టాలలో అవసరతలలో పాలు పొందుతున్నామా? అటువంటి భారం కలిగియున్నామా? తోటిమనిషి ఆకలిని గుర్తించే హృదయం, దాహంను గుర్తించే మనసు, వస్త్రహీనత చెరసాలలో ఉండేవారి పరిస్థితిని, పరదేశిగా జీవించేవారి బాధను అర్థం చేసుకొని వారిని ఆదరించడం, అవసరతలు తీర్చడాన్ని బట్టి వారు పరలోక రాజ్యమునకు వారసత్వం నిలుపుకొనే హృదయం కలవారు. వారే నీతిమంతులు. ఈ నీతిమంతులను దేవుడు చూస్తున్నాడు. పరలోక రాజ్యం లభిస్తుందని అలా చేయలేదు. కాని ఇతరుల అవసరాలు కష్టాలు చూసి హృదయం ద్రవించే మంచి అలవాటు కలిగి ఇతరులను ఆదరించారు. వారి హృదయము యేసుకు తెలుసు.

ఇచ్చే గుణం ఒక తర్ఫీదు. అది అలవాటుగా మారిందాక ప్రాక్టీసు చెయ్యాలి. ఈ లోకములో ఎన్ని బైబిలు డిగ్రీలు సంపాదించావని, ఎన్ని మీటింగులు కష్టపడి డబ్బుఖర్చుచేసి సాగించావని, రోజుకు ఎన్నిసార్లు బైబిలు చదువావని, ఎన్నిసార్లు ప్రార్థన చేశావనేది కాదు గాని, ఆ సమయములో ఎందరు నిరుపేదలు అవమానించబడ్డారో ఎందరు వస్త్రహీనులు పరిగణలోకి రాకుండినారో ప్రభువు చూస్తున్నాడు. ధనవంతుడు – లాజరు ఉపమానములో కూడా ధనవంతుడు నిత్యనరకాగ్నిలో పడుటకు కారణం? మనకు తెలుసు.

అసలు ఈ విషయం ఆలోచిస్తే ప్రతిరోజు మన దగ్గరకు వచ్చే ఆకలిగొనినవారు, దప్పిగొనినవారు వస్త్రహీనులు, చెరలో ఉన్నవారు , మనం నీతిమంతులముగా దేవుని దృష్టిలో పడుటకు లేక పరలోకములోకి మనం ప్రవేశించటానికి మెట్లవంటివారు.

తన దగ్గరకు పరుగెత్తి వచ్చి మోకాళ్ళూనిన ఒక అధికారితో ప్రభువు బీదల సంగతి ముందు విచారించి తర్వాత నా వద్దకు రా! అన్నాడు. మనం ప్రభువును యథార్థంగా ప్రేమించిన వారమైతే మనలో ధాతృత్వం దానంతట అదే పుడుతుంది. దానికి మూలం **క్రీస్తుయేసుకు కలిగిన మనస్సు మీరును కలిగియుండుడి.**

మన ఇంటి గడప లోపల నివశిస్తున్న మనష్యులమీద ఉన్న ప్రేమకి, మన ఇంటి గడప అవతల ఉన్నవారిని ప్రేమించే పద్ధతికి వ్యత్యాసము లేకుండా మనలను చేయగలవాడు మనప్రభువు ఒక్కడే!

# సాక్ష్యము

మా తండ్రిగారు చందలూరి రామారావుగారు. తల్లిగారు అన్నపూర్ణమ్మ. వారికి ఇద్దరు సంతానము. నా సహోదరుడు నేను. నా పేరు  పార్వతి. మేము వినుకొండలో జీవించే వారము. నా చిన్నతనములో మా తల్లిగారు చాలా అస్వస్థకు గురియై దాదాపు 15 సంవత్సరములు మంచములో ఉండినది. మా తండ్రిగారికి మేనరికం ఉండినను మా అమ్మను వివాహము చేసుకొనినందున మా నాన్నగారి బంధువులు మా అమ్మకు చేతబడి చేయించారని అందరు అనుకొనేవారు. నేను మా ఇంటిలో విగ్రహాలముందు కూర్చుని మా అమ్మ ఆరోగ్యం కొరకు మా అమ్మని బాగు చెయ్యమని ఏడ్చేదానను. మేము వైశ్యులము. అనేక విగ్రహాలకు పూజచేసేదానను. అటువంటి పరిస్థితులలో మా బంధువు ఒకాయన మా అమ్మగారికి యేసుప్రభువును గురించి చెప్పి రోమన్ క్యాథలిక్ మందిరానికి నడిపించారు. మా అమ్మగారిని మందిరానికి తీసుకెళ్ళాలంటే ఒంటెద్దు బండి కట్టించి అమ్మని పడుకోబెట్టి తీసుకొని వెళ్ళేవారు. మందిరంలోని గురువులు మా అమ్మను తొమ్మిది వారాలు అలా మందిరానికి తీసుకొని రమ్మన్నారు. తొమ్మిదవ వారంలో దేవుడు వారికి బయలుపరచిన రీతిలో హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఆమె నడువలేదు. అయితే హాస్పిటల్‌లో చేర్చిన తర్వాత – పదిహేను రోజులకే ప్రభువు మహా కృపవలన అమ్మ లేచి నడవడం ప్రారంభించింది. ఒకరోజు నేను యేసయ్య మందిరములోనికి ఒంటరిగా వెళ్ళాను. మొదటిసారి అక్కడే దేవుని సన్నిధిని అనుభవించాను. అప్పటినుండి ప్రభువు అంటే ఎవరో తెలుసుకొని ఆయన యందు విశ్వాసముంచి ప్రార్థన చేసుకొనేదానను.

నా 17వ యేట నా వివాహము గురించి ప్రస్తావన వచ్చినపుడు నన్ను చూడవచ్చే వారికి మా ఇంటి చుట్టు ప్రక్కల ఉండేవారు – మేము యేసయ్యను నమ్ముకొన్నామని చెబుతుండేవారు. అందువలన నాకు వచ్చిన సంబంధాలు ఏవి ఫలించలేదు. మా అమ్మగారికి – ప్రభువును నమ్మిన వారికి నన్నిచ్చి పెండ్లి చేయాలని ఆశ. మా నాన్నగారు తీవ్రమైన వ్యతిరేకత చూపించినపుడు ఇంతగొప్ప జబ్బును బాగు చేసిన ప్రభువే నా వివాహం నిర్ణయిస్తాడని మా అమ్మ చెప్పేది. శిఖాకొల్లి చంద్రశేఖర్‌గారు చీరాల వాస్తవ్యులు. ఆయన వస్త్రముల అంగడిలో పనిచేస్తుంటారు. మేము యేసుప్రభువును నమ్ముకున్నామని ఆయనకు తెలియదు. 1978 జూన్ 18న మాకు వివాహము జరిగినది. నా భర్తగారు వివాహమైన నాటినుండి నన్ను ప్రభువుకు దూరం చెయ్యాలని ఎంతగానో ప్రయత్నించారు. ఆయన చాలా కోపం గలవాడు. నన్ను బైబిలు చదువనిచ్చేవాడుకాదు. ప్రార్థన చేసుకోనిచ్చేవాడు కాదు. బైబిలు కనిపిస్తే కాల్చి వేస్తాను అనేవాడు. బైబిలును రహస్యంగా దాచిపెట్టుకొని చదివేదానను. దేవునిబిడ్డలు మా ఇంటికి వస్తే రానిచ్చేవాడుకాదు. బైబిలు కనబడితే తగుల బెడతా ననేవాడు.

నాకు ఇద్దరు పిల్లలు కలిగారు. ఒక బాబు, ఒకపాప. పిల్లలనిద్దరిని బలవంతముగా విగ్రముల వద్ద కూర్చుండ బెట్టేవాడు. నన్ను కూడా విగ్రహారాధన చెయ్యమని బలవంత పెట్టేవాడు. నేను మాత్రం అందుకు ఎన్నడు సమ్మతించలేదు. నేను ఆదివారము కూరగాయలు కొనడానికి బజారు వెళ్ళి అక్కడ సమీపంలో ఉన్న ఓ చర్చికి వెళ్ళి పదినిమిషాలు కూర్చుని మరలా ఇంటికి వెంటనే వచ్చేదాన్ని. నా వివాహం అయిన తర్వాత 19 సంవత్సరాలు రహస్యంగా చర్చికి వెళుతూ ఎక్కువసేపు చర్చిలో కూర్చుండలేక పోయానని బాధపడే దానను. ఎప్పటికైనా నా భర్తను దేవుడు మారుస్తాడని ఆయన కోసం ప్రార్థించేదానను.

నాకు మొదటి కాన్పు సమయములో సాతానుడు నాకు కనబడి పిల్లవానిని తీసుకొని పోవడం చూచాను. ఆ సంగతి మా అమ్మకి చెబితే – దేవుడు అలా జరగనివ్వడు అని అన్నది. అయితే హాస్పిటల్‌లో బాబుకు వెయ్యవలసిన సూదిమందుకు పొరపాటున మరొక సూదిని నర్సు మార్చివేసింది. అప్పుడు బాబుకు చాలా అపాయము

కలిగినది. అయినా ప్రభువు కాపాడాడు. మా అమ్మ బహుగా ప్రార్థించినది. ప్రభువు ఆమె మొరాలకించాడు.

ఇలా కొంతకాలము జరిగిన తర్వాత పిల్లలు కూడా పెద్దవారైనపుడు వారు ప్రభువునందు విశ్వాసముంచి ప్రార్థించే వారు. వారిని, నన్ను కూడ నా భర్త తన మొండి వైఖరితో అప్పుడప్పుడు విగ్రహాల దగ్గర కూర్చోబెట్టేవారు. అయినా వారు యేసయ్య మీదనే విశ్వాసముంచేవారు. నాకు మనస్సులో నెమ్మది లేని జీవితం అయింది. నెమ్మదిలేని జీవితము ఎందుకు ప్రభువా నన్ను తీసుకొని వెళ్ళు అని ప్రార్థించేదానను. 1998 జూన్ నెలలో14వ తారీఖున అపాయకరమైన స్థితిలో నా కుమార్తెను ఆస్పత్రిలో చేర్చాము. అప్పుడు ఒక దేవుని సేవకురాలైన సహోదరి వచ్చి పాప ప్రక్కన కూర్చుని నీ పాపాలన్ని ప్రభువు దగ్గర ఒప్పుకోమ్మా అని చెప్పింది. పాప దేవుని ప్రార్థిస్తూ దేవుని దగ్గరకు వెళ్ళిపోయింది.

ఈ సంఘటనతో నా భర్త మానసికముగా కృంగి పోయాడు. మనశ్శాంతి లేక ఎంతో బాధపడేవాడు. ఈ సంఘటనతో అయిదు నెలలు ప్రార్థన చేసుకోలేక పోయాను. ఒక్కదినం కూడా వాక్యము సరిగా చదవలేక పోయేదానిని. ఒక దినాన బైబిలు తీసుకొని చదవడానికి తెరిచాను. యెహెజ్కేలు గ్రంథము 36వ అధ్యాయము 6వ వచనము నుండి 15వ వచనము వరకు చదివాను. ...**మీరు అన్యజనుల వలన అవమానము నొందితిరి గనుక రోషముతోను కోపము తోను నేను మాట ఇచ్చియున్నాను** అని ప్రారంభించి... 15 చివరిలో **నిన్ను గూర్చి అన్యజనులు చేయు అపహాస్యము నీకు వినపడకుండ చేసెదను. జనుల వలన కలుగు అవమానము నీవిక భరింపవు** అని చదివాను. అలా చదువుకొనుచుండగా 11వ వచనము – **మునుపటి కంటె అధికమేలు మీకు కలుగచేసెదను అప్పుడు నేను యెహోవానై యున్నానని మీరు తెలుసుకొందురు** అనిన మాట నా హృదయాన్ని తాకింది. దేవుడే నాతో ఈ వాక్యం ద్వారా మాట్లాడినాడని భావించి ఆమాట యందు విశ్వాస ముంచినాను. ప్రభువు ఇలా మాట్లాడిన కొద్ది రోజులకే నేను టేపు రికార్డులో దేవునిపాటలు పెట్టినపుడు నా భర్త కూడా వింటుండేవారు. ప్రభువు అంటే ఇష్టంలేని ఆయన ఆ పాటలను వినడం మొదలుపెట్టాడు. కొన్ని రోజులకు ఆయనే ఆ పాటల పెట్టుకొని వినడం ప్రారంభించాడు.

మా పాప చనిపోయిన తర్వాత నేను మరికొందరు సహోదరీలు ప్రార్థిస్తున్నప్పుడు ఆయన అభ్యంతరము చేయలేదు. పాప చనిపోయిన తర్వాత అయిదు నెలలకు నవంబరు 13న ఆయన మొదటిసారి బైబిలు చదివారు. అప్పుడే నేను ఇంటిలో నుండి కొన్ని విగ్రహాలను తీసి వేశాను. ఆ తర్వాత ఆయన మారుమనస్సు పొందారు. నా భర్త ప్రభువును నమ్మిన కొన్ని రోజులకే నేను 29 నవంబరు 98న బాప్తిస్మము తీసుకున్నాను. 14వ తారీఖున నా భర్తతో కలిసి మొదటిసారి బైబిలు చదివి ప్రార్థించుకున్నాను. ఆ దినమున మరికొన్ని విగ్రహాలను ఇంట్లోంచి తీసివేశారు. 15 నవంబరున నా భర్త, నేను మొదటిసారి ఓ సహోదరితో కలిసి ప్రార్థనా మందిరానికి వెళ్ళాము. అక్కడ దేవుని వాక్యము ఆయన హృదయాన్ని కదిలించింది. ఏదో క్రొత్త అనుభూతితో ఆయన ఇంటికి వచ్చారు. తర్వాత ఆయన ప్రభువు వద్ద ఆయన పాపములు ఒప్పుకున్నారు.

ఆయన గత 25 సంవత్సరాలుగా సిగిరెట్టు త్రాగుచుండే వారు. ఆ బలహీనత ఆయనను వదలలేదు. ప్రభువు అత్యంత కృపవలన 1-1-99 నుండి దాని నుండి ప్రభువు శాశ్వతంగా ఆ అలవాటును దూరంచేశారు. 16 మే 99న నా భార్త బాప్తిస్మము తీసుకున్నారు. ఆయన ప్రభువు సన్నిధిలో ఎంతో సంతోషించారు. ఎంతో ఆనందంగా ఉండేవారు. ఇలా ఉంటున్న సమయములో కొన్ని శోధనలు మా కుటుంబములో వచ్చినప్పటికి దేవుడు తానే మమ్ములను బలపరిచి నిలబెట్టినాడు.

2002 నుండి చీరాలలో కరపత్రాలు పంచడం ప్రారంభిం చాను. మా బాబు పేరు రమేష్. యం.సి.ఎ. చదివి హైదరాబాదులో ఉద్యోగము చేస్తున్నాడు. నా కుమారుని చదువుకు అవసరమైన ధనము దాదాపు లక్షా ఇరవై వేలు రెండు మూడు రోజుల్లోనే ప్రభువు సమకూర్చి ఇచ్చాడు. దేవునికి వందనాలు. మా కొరకు ప్రార్థించండి.



రెవ.డా|| కె. జోసఫ్

# క్రొత్త సంవత్సరము

క్రొత్త సంవత్సరం వచ్చిందంటే మనుషులందరు కుల మతాలతోటి సంబంధం లేకుండా క్రొత్తదనం కోరుకుంటు వుంటారు. అయితే ప్రసంగి. 1:9లో "మునుపు వుండినదే ఇక వుండబోవునది మునుపు జరిగినదే ఇక జరగబోవును. సూర్యుని క్రింది నూతనమైనది ఏదియులేదు". ఇది అక్షరాలా నిజం నా చిన్నతనంలో ఒక వ్యక్తి శాస్త్రాలు, తత్వజ్ఞానము కలిగిన ఒక మేధావి "నూతనమైనది ప్రపంచంలో ఏదైనా వున్నదా" అని ఒక సవాలు వేశాడు. దానికి ఎవరూ కూడా జవాబు చెప్పలేక పోయారు. ఇప్పుడు కూడా ఎవరు చెప్పలేక పోయారు. ఒక వేళ మనకు విమానాలు, టీవీలు, టెలిఫోన్‌ల వంటి అధునాతన టెక్నాలజీ అంతా కూడా క్రొత్తది కదా అని అనుకుంటే ఈ టెక్నాలజీ అంతా పూర్వం వుండినదే అయితే అది వేరే రూపంలో వుండేది. ఇప్పుడు మనం చూస్తున్న క్రొత్త క్రొత్త ఫ్యాషన్‌లు కూడా పూర్వకాలం వుండినవే ఇప్పుడు నాగరికతా అనే పేరుతో శరీరాన్ని expose చేస్తూ మనము ధరించే పొట్టిపొట్టి వస్త్రాలు ఆదికాలంలో ఆనాటి అనాగరికులు ధరించేవారు. ఆ మాటంటే అందరికి చాలా కోపం వస్తుంది కూడా ఏమైనప్పటికి క్రొత్తదంటూ ప్రపంచంలో ఏమీలేదు.

క్రొత్తదనమనేది ఒక్క క్రీస్తులోనే మనకు దొరుకుతుంది. అంటే ప్రకృతి సంబంధమైన క్రొత్తదనం ప్రపంచంలో లేదు కానీ ఆత్మ సంబంధమైన క్రొత్తదనమొక్కటే మనం పొందగలం. అది కూడా క్రీస్తులోనే. క్రొత్తగా జన్మించితేనే (యోహాను 3:3) క్రీస్తుయేసునందు ఉన్నవాడు నూతన సృష్టి పాతవి గతియించెను ఇదిగో క్రొత్తవాయెను (2కొరింథీ 5:17).

ఈ క్రొత్తదనము మీద మనం అనేక ప్రసంగాలు విని వుంటాము అయినప్పటికి మనం బాహ్యంగా క్రొత్తగా కనబడాలనే చూస్తాము గాని అసలైన క్రొత్తదనం కొరకు చూడము. క్రొత్త సంవత్సరం క్రొత్త వస్త్రాలను క్రొత్త క్రొత్త ఆభరణాలలో ఇళ్ళు వళ్ళు క్రొత్తగా అలంకరించుకొవడంలో లేదు అని మనకందరికి తెలుసు. అయినప్పటికి దానిమీద మన ధ్యాస. అసలైన క్రొత్తదనము క్రీస్తునందు మారిన జీవితంలో వుంటుంది. క్రీస్తు భోదలలో క్రొత్తదనం వుందని అందరికి తెలుసు. అప్పటికి ప్రజలు కూడా "ఇదేమిటి క్రొత్త బోధగా వుందే అన్నారు". ఆ క్రొత్త బోధల ప్రకారం జీవించే వారందరూ క్రొత్త జీవనము కలిగివున్నారు శరీరసంబంధ మంతయు పాతది. ఆత్మ సంబంధమైనది నూతనమైనది. అనగా శరీర సంబంధమైన కార్యములను అనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహములు, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతులు, అల్లరితో కూడిన ఆటపాటలు అనునవి అన్నీ కూడా ప్రాచీన పురుషుని లక్షణాలు ఆత్మసంబంధమైన ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము అనునవి క్రొత్త జీవితానికి సంబంధించినవి.

కాబట్టి క్రొత్తదనమును ఆశిస్తున్న ప్రియులందరు కూడా తమ్మును తాము మోసపరచుకొనకుండా శరీర సంబంధమైన వాటి విషయం ఆసక్తి కనపరచకుండా ఆత్మ విషయమైన వాటియందు ఆసక్తి కలిగియుండవలెనని కోరుచున్నాను. అయితే చెప్పటం సులభం కాని ఆచరణ చాలా కష్టతరం. అట్లని సమర్ధించుకునే మన వంటివారు వుంటారనే ప్రభువు

ముందుగానే "మనుష్యులకు సాధ్యము కానిది దేవునికి సాధ్యము" అని సెలవిచ్చాడు.

నీళ్ళ మీద నడవడం ప్రపంచంలో ఎక్కడా ఎప్పుడు జరగనిది ప్రధాన శిష్యుడైన పేతురు కూడా నీళ్ళ మీద నడవాలని ప్రయత్నంచేసి మునిగాడు. ఎందుకంటే మనుష్యు లకు అసాధ్యం, సైన్స్‌కి విరోధం అయినప్పటికి యేసు సహాయంతో నడవగలిగాడు. అట్లాగే ఈ పాపలోకంలో ప్రాచీన పురుషుడు (సాతాను) తాండవిస్తున్న ఈ సమయంలో నూతన జీవనము క్రీస్తుతో సాధ్యమవుతుంది. దీనిని గురించి క్రొత్తనిబంధనలో పౌలుగారు. "కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను" (ఎఫెస్సీ 4:22-24).

"కావున భూమి మీదనున్న మీ అవయవములను అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనమైన ధనాపేక్షను చంపివేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును. పూర్వము వారి మధ్య జీవించినప్పుడు మీరును వీటిని అనుసరించి నడుచుకొంటిరి. ఇప్పుడైతే మీరు కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీ నోట బూతులు అనువాటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధ మాడకుడి; ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు". కొలస్సీ 3:5-10.

ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఎఫెసీ. 4:23వ వచనం మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై చిత్తవృత్తియందు అంటే చిత్ అంటే మనస్సు. మనస్సునందు నూతనపరచబడినవారై అనగా మారుమనస్సు పొందినవారై ఇంకా లోతుగా దీనిని తర్కిస్తే రూపాంతరం పొందినవారై అని అర్థం. రూపాంతరం అంటే వేరే రూపం ధరించుకొనుట. దానినే పౌలుగారు రోమా 12:2లో మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరం పొందుడి అని వ్రాస్తున్నాడు. రూపాంతరం పొందుట అనేదానికి సీతాకోకచిలుకే చక్కటి నిదర్శన. రూపాంతరం పొందక మునుపు దాని జీవితం గొంగళిపురుగు జీవితం ఈ గొంగళి పురుగు నాశనకారి అసహ్యమైన ఆకారం నేలమీద ప్రాకే జీవితము పంటలను పాడుచేసే గుణం. అయితే అది రూపాంతరం పొంది సీతాకోకచిలుక అయినప్పుడు ఎంతో సుందరమైన జీవితం మనుషులకు ఆనందం కలిగించే ఆకారం పంటలను అభివృద్ధిపరచే స్వభావం. అటువలే గొంగళిపురుగువలె అసహ్యకరంగా వున్న మన జీవితాలు మారుమనస్సుతో రూపాంతరము పొందిన తరువాత సీతాకొక చిలుకవలె క్రొత్త జీవితంలో ప్రవేశించగలము. ఇప్పుడు మనము ఈ నూతనమైన జీవితంలో అనేకమైన ఆశీర్వాదాలు మనము కోరిన విధంగా పొందగలము.



**పాఠకులకు, చందాదారులకు,**

**ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు**

**నూతన సంవత్సర**

**శుభాకాంక్షలు!!**

**- చీఫ్ ఎడిటర్**

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - ఎస్తేరు

పిల్లలూ!ఎలా ఉన్నారు? క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌తో బాగా బిజీగా ఉన్నారా? మనం ఎంత బిజీగా ఉన్నప్పటికి దేవునికి కొంత సమయాన్ని కేటాయించి, దేవుని జ్ఞానాన్ని తెలుసు కోవాలి. మరి ఈ రోజు కథలోకి వెళ్దామా.

దేవుని ప్రజలైన యూదులు బబులోను చెరలో ఉన్న కాలంలో, అహష్వేరోషు అనే రాజు 127 సంస్థానాలను పరిపాలించాడు. అహష్వేరోషు భార్య పేరు వష్తి. వష్తి సౌందర్యవతి. రాజు షూషను కోట నుండి తన పరిపాలన కొనసాగించేవాడు. రాజు తన రాజ్యము యొక్క ఘనతను అందరికి తెలిసేలా , ఘనులను, గొప్పవారిని, పరాక్రమ వంతులను ఆహ్వానించి 180 రోజుల పాటు పెద్ద విందు చేశాడు. ఆ తరువాత షూషను కోటలోని ప్రజలందరికి, అల్పులకు, ఘనులకు, షూషను కోట ఆవరణంలో ఏడురోజుల పాటు మరోక విందు ఏర్పాటు చేశాడు. రాణియైన వష్తి కూడ కోటలోని స్త్రీలకు విందు చేసింది. విందు ఏడవరోజు రాజు సౌందర్యవతియైన వష్తిని, కిరీటము ధరించి తన సన్నిధికి రావలసిందిగా ఆజ్ఞాపించాడు, అయితే వష్తి రాజాజ్ఞ ప్రకారం చేయడానికి ఒప్పకపోవడంతో రాజుకు కోపం వచ్చి, ఇక ఎన్నడు వష్తి, రాజు సన్నిధిలోకి రాకుండునట్లు ఆజ్ఞాపించెను. అంతేకాదు వష్తి కంటే యోగ్యురాలిని రాణిగా నియమించాలని తీర్మానించాడు.

రాణి అగుటకు అర్హులైన వారు షూషను కోటలో హేగే అనే షండుల వంశస్థుల అధీనంలో ఒక సంవత్సర కాలము ఉండి రకరకాలైన సుగంధ వర్ణములతో గోపరస తైలముతో తమ్మును తాము సిద్ధపరచుకొని, తమ పరిమళ క్రియలు పూర్తి అయినపుడు రాజు సన్నిధికి వెళ్ళాలి. మరునాడు రాజు ఉపపత్నులను సంరక్షించే షయష్గజు అనే షండుని వశములో ఉన్న 2వ అంతఃపురములోకి వెళ్తారు. రాజు పేరు పెట్టి పిలిస్తే తప్ప ఎవ్వరును రాజు సన్నిధికి రెండవ సారి వెళ్ళకూడదు. రాణిగా ఎంపిక కావడానికి అర్హత ఉన్న వారినందరిని షూషను కోటకు చేరుస్తున్నారు. అలా షూషను కోటకు చేరిన వారిలో ఎస్తేరు కూడ ఒకతె.




నెబుకద్నెజరు రాజు చెరపట్టి తెచ్చిన యూదా దేశస్థులలో మొర్దెకై ఒకడు. ఇతను దైవభక్తి కలిగిన బెన్యామీను గోత్రస్థుడు. తన పినతండ్రి యైన అబీహాయిలు చనిపోగ, అబీహాయిలు కుమార్తెయైన హదస్సాను తన కుమార్తెగా స్వీకరించి ఆమెను పోషించుచుండెను. హదస్సా అందమైనది, దైవభక్తి కలిగినది, ఎల్లప్పుడు మొర్దెకై మాట ప్రకారం నడుచుకునేది. రాణిని ఎంపిక చేయుటకు రాజాజ్ఞ జారీ కాగా హదస్సా కూడ షూషను కోటకు చేరింది. అయితే మొర్దెకై హదస్సాకు ఎస్తేరు అను పేరు పెట్టి తన వంశమును, తన జాతిని గుర్చి ఎవరికి తెలియపరచక జాగ్రత్త పడమని ఆజ్ఞాపించెను. ఆ విధంగా ఎస్తేరు అను హదస్సా షూషను కోటలోకి ప్రవేశించింది.

కోటలోని షండులందరి దృష్టికి ఎస్తేరు దయపొంది యుండెను కాబట్టి ఆమె పొందవలసినవన్నీ త్వరితగతిన ఆమెకు ఇవ్వబడెను. ఆమె తన వంశమును గూర్చి ఎవరికి తెలుపలేదు. ఎస్తేరు రాజు సన్నిధికి వెళ్ళవలసిన సమయం

వచ్చినపుడు, హేగే నిర్ణయించిన అలంకారము కాక ఆమె ఇంకేమియు అడగలేదు. ఆమె రాజు దగ్గరకు వెళ్ళినప్పుడు రాజు స్త్రీలందరి కంటె ఎస్తేరును ఎక్కువగా ప్రేమించెను. ఆమె రాజు యొక్క దయాదాక్షిణ్యాలు పొందెను. రాజు తన కిరీటము ఎస్తేరు తలపై ఉంచి ఆమెను వష్తికి బదులు రాణిగా నియమించెను. రాజు ఎస్తేరు నిమిత్తము ఒక గొప్ప విందు చేయించెను. ఎస్తేరు రాణైనప్పటికి మొర్దెకైకు లోబడి ఉండేది.

ఎస్తేరు తాను బానిసగా ఉన్న దేశానికే రాణి అయ్యింది. ఎంతో ఆశ్చర్యమో కదా! వచ్చే మాసంలో ఎస్తేరు జీవితం లోని మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుందాం!

---

**11వ పేజీ తరువాయి....**

వాటిలో ఢిల్లీ శిశుభవన్ ప్రారంభోత్సవానికి గొప్పవారు హాజరయ్యారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆయన ఆప్తమిత్రుడు, హోంమంత్రి కృష్ణమోహన్ హాజరయ్యారు. ఇంతమంది గొప్పవారి మధ్యలో మదర్ తెరీసా తన ప్రభువును మరువలేదు. మనమందరం ఈ గృహము యొక్క యజమాని, సంరక్షకుడైన యేసుప్రభువుకు వందనాలు చెల్లిద్దాము అన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ రెండు చేతులు జోడించి ప్రభువుకు వందనాలు చెల్లించారు. మదర్ తెరీసా అక్కడ అనాధ చిన్నబిడ్డలతో నెహ్రూ గారిని పూలమాలతో సత్కరించారు. అయ్యా, మేము చేస్తున్న సేవ గురించి వివరించ మంటారా అని నెహ్రూగారితో అన్నప్పుడు, మదర్ నాకు అన్నీ తెలుసు, అందుకే ఇక్కడున్నాను. మీరు ఈ బిడ్డల బాగోగు లను చూడండి ఏదో ఒకరోజు ఈ బిడ్డలలో ఒకరు ఈ దేశ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఎంత గొప్ప ఆశ. ప్రభువుకు అసాధ్యమైనదేమైనా ఉన్నదా? బరాక్ ఒబామా ప్రసిడెంట్ ఆఫ్ అమెరికా అవుతారని ఎవరైనా ఊహించారా? మనందరం ప్రార్థిస్తే ప్రభువు ప్రణాళికలో అలాంటి అవసరముంటే ఆనాటి నెహ్రూ ఆశ నెరవేరు తుందేమో. ఇందిరాగాంధీతో మదర్‌కు మంచి పరిచయం ఉండేది. ఆమె ద్వారానే నెహ్రూగారికి తన సేవ వివరాలు అంది ఉండవచ్చు. కమలా నెహ్రూ చనిపోవడంతో ఇందిరా గాంధీని పెంచడంలో నెహ్రూగారు ప్రత్యేక శ్రద్ధ చూపిం చారు. 43సం॥ల వయస్సులో ఇందిరాగాంధీ నైపుణ్యంగల రాజకీయవేత్తగా ఎదిగారు. నెహ్రూగారి ఆరోగ్యం విషమిస్తే ఆమె ప్రధానమంత్రి అవుతారని ప్రజలంతా అనుకుంటు న్నారు. అలా జరిగితే దేశప్రధాని మదర్ తెరీసాకు తెలిసిన వారవుతారు.

(సశేషం)




# హన్నాకృప

# క్రిస్టియన్ బుక్ సెంటర్

**రైల్వేస్టేషన్ రోడ్, క్లూపేట, 6వ లైను, ఒంగోలు-523001, ఫోన్: 9440217726**

**మా వద్ద అన్నిరకముల బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్, సండేస్కూల్ బైబిల్ గేమ్స్ మొదలగునవి లభించును. మీకు కావలసిన బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్ ఈ క్రింది వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చును**

**www.onlinetelugubible.net**

ఆధునిక దృక్పథం

క్రొత్త కోణాలు

# 10. ధన్యతలు : హృదయశుద్ధి - దేవుణ్ణి చూట్టం

## Beatitudes

**"హృదయశుద్ధి గలవారు ధన్యులు వారు దేవుని చూచెదరు" – మత్త. 5:8**

"Blessed *are* the pure in heart, for they shall see God"_ KJV.

**దేవుణ్ణిచూడాలని అందరికీ ఆశే కాని, అది దేహసంబంధమైన కళ్ళతోనే చూడాలా? అసలు అలా చూస్తే ఏ రూపంలో చూస్తావో నీకు పూర్వజ్ఞానం ఉంటేగా. ఏ విగ్రహాన్ని లేక ఏ పోటో లేక పెయింటింగును బట్టిపోల్చుకోవాలని! మోషేకది మండుతున్న పొద, పౌలుకది గొప్ప ప్రకాశత, కొందరికదొక స్వరం, మరికొందరికదొకకల. అలానే హృదయశుద్ధి అంటే ఒకతపేళాను బూడిదతో తోమినట్లు తోమితే వచ్చేదా? హృదయశుద్ధికి ఆనవాళ్ళేమిటి? చూడండి!**

ఈ వ్యాసం క్రొత్తకోణాల్లో పదోది; ధన్యతల్లో ఆరోది. దీన్ని బోధ లేక 'ప్రసంగం' అంటం లేదు. ఆ మాటలు గుడులకు, ప్రసంగీకులైన దైవదాసులకు ప్రత్యేకిస్తున్నాను. ఇది చదివేముందు పునశ్చరణలో (మధ్య అంచులు కట్టిన చట్రంలోని విషయం) చదవండి. 'ధన్యత' అనే మాట అసలు అర్థం తెలుస్తుంది. అలానే, ఈ వ్యాసాల్లో వచ్చే గ్రీకు మొదలైన మాటలను గురించి రెండో పేజీలో మధ్య చట్రంలో రాసిన విషయం కూడ చదవండి. ఈ వ్యాసాలు అచ్చంగా గొప్ప చదువులు చదివిన వారికేననిగాని, సామాన్యులు కూడ సులభంగా అర్థం చేసుకొంటారనిగాని కాదు. ఎవరి విజ్ఞానం, ఆత్మీయ జ్ఞానం అంతస్తును బట్టి వారు చదువుకోవచ్చు; అర్థం చేసుకో వచ్చు; ఆసక్తి పెల్లుబికితే మరికొన్ని గ్రంథాలు చదివో, పెద్దలను అడిగి తెలుసుకొనో తమ అవగాహనను పెంచుకో వాలనే అభిలాషతో వ్రాస్తున్నానివి.

అసలు, రక్షణ పొందటానికి గొప్ప చదువుగాని, బైబులు వేదాంత కూలంకష జ్ఞానంకాని కాదు ఉండాల్సింది. యేసు క్రీస్తు నా రక్షకుడు, ప్రభువు అని నమ్మటం. నమ్మకముందే అన్నీ తెలుసుకోవాల్సిన అవసరముందని కొందరు నడమంత రపు జ్ఞానంతో మిడిసిపడే మేధావులనుకొంటుంటారు. నమ్మకం, విశ్వాసం, (ఫెయిత్) కలిగాక ఎంతైనా బైబులును పరిశోధించి విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. బైబులు చదవేది దానిలోని తప్పులు పట్టాలనే బేవార్సు కోరికతో కాకూడదు సుమా.

సాధారణంగా బైబులు చదివి, ప్రార్థన చేసి, గుళ్ళకు పోయే ప్రతి ఒక్కరూ తమకు హృదయముందని, అది పవిత్రం (pure)గా ఉంటుందని భావిస్తారు. మంచిదే. అయితే, పవిత్రత అనేది ప్రధానంగా రెండు విధాలు — మనుష్యుల ముందు పవిత్రత; దేవుని యెదుట పవిత్రత. దేవుడు హృదయ రహస్యాలు తెలుసుకోగలిగే వాడు. మనుష్యులు హృదయ రహస్యాలను చూట్టానికి వారికెలాంటి (X-Ray) కళ్ళులేవు. కనుక మనుష్యులు పై వేషాన్ని, మాట, పలుకు, అలవాట్లు, ప్రవర్తన మొదలైన బాహ్యాచారాల్ని బట్టి మాత్రమే ఒకరి ప్రవర్తనను పవిత్రతను అర్థం చేసుకొంటారు; అభినందిస్తారు, ఆదరిస్తారు. ఒక మనిషి బాహ్య ప్రవర్తన వెనుక ఉండే కాఠిన్యాన్ని, హృదయ మాలిన్యాన్ని, రహస్య అలవాట్లను చూడలేము. అంటే క్రీస్తును వెంబడించే వారు మనుష్యుల మన్ననల కొరకు మాత్రమే తమ బాహ్య ప్రవర్తనను మెరిపించకూడదు, భ్రమింపజేయకూడదు. మనం మన్నన పొందాల్సింది, వీపు తట్టించుకొని 'భళా' అనిపించు కోవాల్సింది యేసు యొద్ద. ఆ యేసు నిజంగా అలా భౌతికం (physical)గా అనడు. అందుకని, అలా యేసు అంటున్నాడో లేదో తెలుసుకోగలిగేది ఎవరికి వారే— అంటే ఆత్మీయ అంతర్దర్శనంతో. ఎదుటి మానవుల అభిప్రాయాల వల్లగాదు. దానికని, దేవుడు మనలో ఒక దీపంలాంటి ఆత్మ, అంతరాత్మ(conscience, Holy Sprit) లను నాటి ఉంచాడు. మన హృదయాలకు సాక్షులు ఎదుటి మానవులను కొనటం, దానికి తగ్గట్లు ప్రవర్తించటం ఆత్మీయ పాపాల్లో అతి ఘాతుకమైనది.

**పునశ్చరణ (Recapitulation)**

❑ ధన్యతలన్నింటికీ వర్తించే కొన్ని విషయాలను గత మాసం కొంత వివరంగా పొందుపరచటం జరిగింది. క్రొత్త చదువరులు, పాతవి గతించినవన్నట్లు క్రొత్తగా మొదలు పెట్టే చదువరులు కొన్ని విషయాలు గుర్తు చేసుకొంటేగాని వాని నేపథ్యం అర్థంకాదు.

❑ కొండమీది ప్రసంగం (మత్త. 5,6,7 అ.) యేసురాజు పరలోకరాజ్య ప్రణాళిక (Manifesto of the The Kingdom of Heaven) అయితే అందలి తొలి పలుకులయిన 'ధన్యతలు' ఆ చట్టాంగానికి అవతారిక (Preamble) అనవచ్చు. అంటే యేసురాజ్య మౌలిక సూత్ర సంక్షిప్త సంచయంగా పరిగణించాలి.

❑ ధన్యతల వాక్యనిర్మాణం ఇంగ్లీషులో *are* అనే క్రియతో భావార్థకాలు (Statements) కాగా, హెబ్రీ/అరామీలలో అవి క్రియాపదంలేని ఆశ్చర్యార్థకాలు (Exclamations). తెలుగులో ఇంగ్లీషు వరుసే వచ్చింది. 'దుఃఖపడువారు ధన్యులు (అయియున్నారు)' అనే వాక్యం 'దుఃఖపడటం ఎంత ధన్యత' అవుతుంది.

★ ధన్యత అనే మాటకు గ్రీకుపదం 'మాకరియోస్' (Makarios). దీని అర్థం ఆ మాటను పేరుగాగల కుప్ర (Cypres). ద్వీపాన్ని బట్టి గ్రహించవచ్చు. ఈ ద్వీపం ఒక ఆనందమయ ద్వీపం. సుందర సిరిసంపదానిలయం. సహజ ఖనిజ సంపత్తి, సస్యశ్యామలం అయిన లోటులేని చోటు. అలాంటి పరిపూర్ణ సంతోషదాయినినే ధన్యతగా గ్రహించాలి. ఇది పరలోక నివాసానికి ఇహలోక సాదృశ్యం.

**వ్యాసరచనోద్దేశం :**

పాత నిబంధనలో అబ్రాహాము మొదలు దేవునిని వెంబడించిన వారికి వాగ్దానం చేయబడ్డ దీవెనలు కోకొల్లలు (ఆది. 10:1-3, మలా. 3:10-12). అందుకు ప్రతిగా మన మా దేవుని జనంగా ఉండాలని పదిఆజ్ఞల్లో మన జీవితశైలిని పొందుపరచాడు. వానినే యేసు 'వద్దు', 'కూడదు' అనే మాటల్లో కాకుండా సానుకూల (Positive) పదాల్లో ధన్యతలుగా అభివర్ణించాడు. వినగానే యివెలా ధన్యతలురా బాబూ అన్నవి అనన్య బహుమాన సాధకాలుగా కొంత నిగూఢంగా ప్రకటించాడు. దీనిని ఆయన ఉద్దేశించిన క్రొత్త కోణాల్లో పరిశీలించడమే ఈ వ్యాసాల ఉద్దేశం.

**హృదయశుద్ధి** (Pure in Heart)

కనుక, ఈ ధన్యతలో మనం ప్రధానంగా యోచించాల్సింది, గ్రహించాల్సింది 'పవిత్ర', 'శుద్ధ'(pure) అనే మాటల అర్థం. గ్రీకులో దీన్ని 'కథారోన్' (Catharos) అంటారు. ఈ మాటకు ఆయా అర్థాలున్నాయి.

(i) శుభ్రమైన (clean) అనే సామాన్యార్థం ఉంది అంటే మురికి గుడ్డల్ని ఉతికినప్పుడు వచ్చే శుభ్రత. 'యేసురక్తంలో ఉదక స్నానం', 'హిస్సోపుతో కడగటం' మొదలైన బైబులు మాటలు మనలో చాలమందికి నాలుక కొనమీదనే ఉంటాయి.

(ii) ఈ శుభ్రత ధ్యానం విషయంలో — దంచి, పొట్టు పోయేట్టు చెరిగి, రాయిరప్పలేకుండ ఏరి శుభ్రం చేయట మనో, సైనికులలో ఉండే అసంతృప్తి, పిరికితనం, అయిష్టత, పోరాడే పౌరుషం లేకపోవటం లాంటి అవకతవకల్ని తీసివేసి (కడిగి శుభ్రం చేసినట్లు) పోరాడే వీరుల్లా ప్రక్షాళించటమని.

(iii) 'కథారోస్' అనేమాట అకేరాటోస్ (Akeratos) అనే మరో గ్రీకు విశేషణం (adjective) తో కలిపి సామాన్యంగా వాడబడుతుంది. ఈ విశేషణం—పాలు,ద్రాక్షారసంలాంటి వాటిల్లో కల్తీ (adulteration) లేకుండా ఉండటాన్ని సూచిస్తుంది. అలానే, మష్టు, మలినం తీసివేసిన లోహాల సందర్భంలో వాడుతాం. 'కాల్చి, పుటంవేసిన అపరంజి' మొదలైనవి కూడ మనకు పరిచయమైనవే.

కనుక, 'శుద్ధి' అనటంలో, కలగలసైన, కల్తీ అయిన, మిశ్రమ

లోహాలై(alloys)లైన వానిని వేరుచేసి శుద్ధీకరించినట్లు. కనుక, సామాన్యార్థంలో

'కలగలుపులుగాని హృదయప్రేరణ (motives)

గల మనుష్యుడు ధన్యుడు; అతడు దేవుని చూచును' అని. అయితే, ఏ విధంగా కూడ కలగలుపులుగాని పవిత్ర ఉద్దేశాలతో ఏ వ్యక్తి అయినా ఏ కార్యమైనా చేయగల్గటం అరుదు అనొచ్చు. మన మేదైనా ఒక మంచి కారణానికి ధారళంగా ఉదారంగా విరాళం యిచ్చామనుకోండి — మన హృదయాంతరాళంలో ఏదో ఒక మంచి కార్యం చేశామనే కమ్మని తృప్తి కలిగి అలా చేసినందుకు మనల్ని మనమే అభినందించుకోవచ్చు. తద్వారా కలిగే ఆనందం, మెప్పు, కృతజ్ఞతాభివందనాలు మనల్ని తబ్బిబ్బు చేయొచ్చు. అదే, త్యాగంతో ఒక మంచిపని చేస్తే తద్వారా ప్రజల్నుండి వచ్చే స్పందన మనలో హతసాక్షుల అనుభూతిని కలిగించవచ్చు. చివరకు ఒక బోధకుడు, సువార్తికుడు, పాస్టరు, ప్రసంగీకుడు సహితం తాను చేసిన మంచి పనికి తన్ను తాను అభినందించుకొనటం సహజమే.

'యాత్రికుని ప్రయాణం' అనే గొప్ప పుస్తకాన్ని రాసిన జాన్ బన్యన్ తన ప్రసంగం ముగించి దిగి వస్తుంటే సంఘస్థులు ఎదురుపోయి 'భలే ప్రసంగం చేశారండీ' అని మెచ్చుకొంటూ అన్నారట. దానికి, బన్యన్ చాల విచారంగా ముఖం పెట్టి — 'అదే, నేను మెట్లు దిగేప్పుడు సాతాను మొదటి మెట్టు దగ్గరే అలా అని చెప్పింది' అని వెళ్ళి పోయాడట.

అంచేత, ఈ ధన్యత మనల్ని బహు ఖచ్చితమైన ఆత్మ పరీక్ష చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నట్లు చెబుతూంది. మనం క్రీస్తు పేరిట చేసే పని సేవగా చేస్తున్నామా? కేవలం జీవితానికే ప్రాధాన్యత నిచ్చి చేస్తున్నామా? మనం చేసే మంచి పనులు యథార్థంగా యితరుల బాగోగులకోసం చేస్తున్నామా? లేక ఆడంబరమైన స్వంత ప్రదర్శనగా చేస్తున్నామా? సంఘంలో మనం చేసేపని క్రీస్తు పరంగా చేస్తున్నామా? మన పలుకుబడి ప్రతిష్టల కోసం చేస్తున్నామా? మనం గుడులకు క్రమం తప్పకుండా వెళుతున్నామంటే అక్కడ దేవుణ్ణి సంధించి మన సహోదరులతో ఐక్యత పొందటానికి పోతున్నామా? లేక ఏదో తాత తండ్రుల నుండి వస్తున్న కుటుంబ అలవాటుగా లేక గౌరవ మర్యాదలనిచ్చే సాంప్రదాయంకోసంగా చేస్తున్నామా? ఇంకా, అనుదినం బైబులు చదవటం, ప్రార్థనలు చేయటం మన జీవితాన్ని ప్రభువుకు సమీపం చేసుకొనటానికా లేక ఏదో మనసానంద అనుభుతిని పొందటానికా, చూచేవారు 'అబ్బో ఎంత భక్తిపరులో' అనుకొనటానికా? ఆ వరుసకు వస్తే — మతం అనేది మన స్వయం పురోగతికి దోహదకారిగా ఉంటుందనా, లేక మనం భక్తిపరులుగా పేరొందటానికా? లేక అది మనకు దేవుణ్ణి మాత్రమే గుర్తు చేస్తూ మన ఆధ్యాత్మిక జీవితాన్ని ఉన్నతస్థాయికి తేగలగటానికా? ఇలా ప్రశ్నలు వేసుకొనిపోవటం చాల బాధ, సిగ్గు కలిగించగలదు. అయితే, ఏ కొంతమంది మాత్రమో వారు చేసే పనుల్ని కలగలుపులు లేని దైవప్రేరిత కార్యాలుగా చేస్తారు. ఒకరు చేస్తారు; ఇంకొకరు చేయరని కాదుగాని, అందరూ కల్తీలేని పవిత్రతో చేయాలని ఇక్కడి సారాంశం.

**దేవుణ్ణి చూట్టం (Seeing God)**

'దేవుణ్ణి చూట్టం' అనేమాట చాల గంభీరమయింది. పాత నిబంధన కాలంలో, మోషే, హనోకు, ఏలియా ప్రభుతులు దేవుని చూచినట్లో, దేవునితో నడిచిన వారిగానో చూస్తాం. కొన్ని సందర్భాల్లో దేవుణ్ణి చూచి బ్రతికిన వారు లేడనేది ఒక భయంకర సత్యం. యాంకిప్పూర్ అనే పండుగరోజు సంవత్సరానికొకసారి యూదుల ప్రధానయాజకుడు పరిశుద్ధ గుడారం లేక దేవాలయంలోని అతి పరిశుద్ధ స్థలంలోనికి పోతాడని మనకు తెలుసు. ఆ సందర్భంలో ఆ ప్రధాన యాజకుని కాలికి దిట్టమైన త్రాడుకట్టి ఇవతలి కొస ఆ స్థలానికి వెలుపలుగా కొందరు పట్టుకొని ఉంటారు. అందుకు కారణం తెరదాటి అతి పరిశుద్ధ స్థలంలోనికి పోయినప్పుడు, అది దేవుడు ఉండే చోటు కనుక ప్రధానయాజకుడు అక్కడ చచ్చిపడి పోవచ్చునని అలా పడిపోతే, అతనిని వెలుపలికి తేటానికి మరెవ్వరు పోయినా అదే జరుగుతుంది. కనుక, వెలుపలి వారు ఆ తాడుపట్టి బయటకు లాగవచ్చునని ఈ ఏర్పాటు.


ఇది సాధారణంగా, దేవుణ్ణి భౌతికంగా చక్షువుల్తో చూట్టాంన్ని గుర్తు చేస్తుంది. దేవుని ప్రసన్నత అంతటిది. దాన్ని, కోటి దీపరత్న కాంతులనండి, ఎన్నో మెగావాట్ల ఎలెక్ట్రో మేగ్నెటిక్ పవర్ ఫీల్డ్ అనండి... మొత్తం మీద దేవుణ్ణి ముఖాముఖిగా చూట్టం సాధారణ వ్యక్తులకు, ప్రత్యేకించి అపవిత్రులకు, ఇంకా చెప్పాలంటే కల్తీ మనుష్యులకు మృత్యు ఘాతమే కావచ్చు.

**క్రొత్తకోణం New Angle**

దేవుణ్ణి చూట్టం పై జెప్పిన అసమాన్య భౌతిక చూపుతోనేకాదు; దేవుని చేతి పనిని చూచిన వారు కూడ దేవుణ్ణి, ఆయన ప్రభావాన్ని చూడగల్గి నట్లే. అంతరిక్షంలోని చుక్కలొకరు చూచాడనుకొండి—ఒక సాదాసీదా మనిషికి అని మిన్నుకురించే బిందువులుగా అనుపిస్తాయి. అదే ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు వాటిని పేర్లతో గుర్తిస్తాడు. అదే ఒక నావికుడు సముద్రంలో తన మార్గం చూపి పోవాలనుకొన్న రేవుకు నడిపించగల మార్గదర్శక జ్యోతులుగా పరిగణిస్తాడు. ఇలా ఒక్కొక్కరు వారు చూచే వస్తువును వేర్వేరుగా చూస్తాడు, గ్రహిస్తాడు. పదిమంది గ్రుడ్డివారు ఏనుగు ఆయా అవయవాలను చూచి పది విధాలుగా వర్ణించిన కథ తెలిసినదేగా. అంతరింద్రియ శుద్ధితో అంతరింద్రియాలతో చూడటం కూడ దేవుణ్ణి చూచినట్టే.

ఒక బూతు మనస్సు గలవానికి ఏ పటంలో కూడ బూతే కనిపిస్తుంది. ఆ ధోరణిలో పళ్ళికిలిస్తాడు; స్నేహితుల్తో బూతు జోకులు వేస్తాడు.

అందుకే యేసు శుద్ధ హృదయాలున్నవారే, పరిశుద్ధ దేవుణ్ణి చూస్తారు. మనం శుద్ధ హృదయంలో 'శుద్ధ' అనే మాట భావం తెలియక మనమెందుకు చూట్టం లేదా అని తలబాదుకొంటుంటాం. కనుక, అలా మంచి ఉద్దేశాలతో ఉన్నవాడు ఏనాటికైనా క్షణక్షణం దేవుని చూట్టం జరుగుతుందని యేసు ఈ ధన్యతలో చేస్తున్న వాగ్దానం.



**ఒక క్షమాపణ**

**(AN APOLOGY)**

ఈ వ్యాసాల్లో గ్రీకు పదాలని చెప్పటం జరుగుతుంది. కొంతమంది పాఠకులకు అది కఠిన మనిపిస్తుంది. మరికొందరికి నా పాండిత్యం వెలగబెడుతున్నాననే వెటకారం పుడుతోంది—సహజమే. నేను గ్రీకు పండితుణ్ణి కాదు; కనీసం ధారాళంగా చదువనైనా రాదు. అయినా, కష్టపడి, ఆయా గ్రంథాల్లో సేకరించి, కొంచెం పై అంతస్తులో అర్థం చేసుకొనే వారికోసం ఈ విషయాలు జొప్పిస్తున్నాను. అదే నా పరిశ్రమ; సేవ. మరో ఆలోచన కూడ వస్తుంది: బైబులు విషయాలు అందరికీ అర్థం అయ్యేలా సింపుల్‌గా ఉండాలి కదా! అవును. కాని, మనం దేవుని వాక్యంలో ఎదగాలి కూడ. బెతెస్డా తటాకం ప్రక్క తిష్ట వస్తే చాలదు **(యోహా.5:1-6)**. ఈ గ్రీకు మాటల బరాటా తీసివేసి చదివినా విషయం బోధపడుతుంది. —**అజావె**

**వచ్చే మాసం: శాంతికరులు - దేవుని కుమారులు**

## చందాదారుల వివరాలు

| | | |
|---|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. | 2,000 |
| శ్రీ కెల్లి ఐజక్ సుకుమార్, ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. | 3,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. | 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. | 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. | 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. | 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. | 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. | 1000 |
| శ్రీమతి రాజ్యలక్ష్మి, భోపాల్ | రూ. | 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. | 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. | 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. | 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. | 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. | 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. | 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. | 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. | 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. | 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. | 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. | 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. | 500 |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగళూర్ | రూ. | 500 |
| శ్రీమతి యు.మేరీసలోమి, సిరివెల్ల, కర్నూలు | రూ. | 500 |
| శ్రీ యం. శ్యాంబాబు, కైకలూరు, కృష్ణా జిల్లా | రూ. | 500 |
| పేరు తెలీదు (తేది19-03-19) బ్యాంక్ అకౌంట్ | రూ. | 500 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. | 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. | 400 |
| పేరు తెలీదు (తేది31-03-19) బ్యాంక్ అకౌంట్ | రూ. | 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. | 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. | 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. | 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. | 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. | 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. | 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. | 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. | 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. | 250 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. | 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. | 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. | 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. | 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. | 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. | 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. | 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. | 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. | 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. | 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. | 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. | 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. | 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. | 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. | 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. | 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. జగదీష్, మధిర, ఖమ్మం జిల్లా | రూ. | 200 |
| శ్రీ యల్. నాగరాజు, నంధ్యాల, కర్నూలు జిల్లా | రూ. | 200 |
| శ్రీ యస్. గోపి, పార్వతిపురం,విజయనగరం జిల్లా | రూ. | 200 |
| శ్రీ యస్. విద్యాసాగర్, ఆత్మకూరు,కర్నూలు జిల్లా | రూ. | 200 |

| | | |
|---|---|---|
| శ్రీమతి కె. లలిత భాగ్యం, కనిగిరి, ప్రకాశం జిల్లా | రూ. | 200 |
| పేరు తెలీదు (7-2-19 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. | 200 |
| శ్రీ ఐ. రాజ్‌కుమార్, గుంటూరు | రూ. | 200 |
| శ్రీమతి.టి. సూర్యకుమారి, మహబూబ్ నగర్ | రూ. | 200 |
| శ్రీ టి. నాగార్జున, కరీంనగర్ | రూ. | 200 |
| శ్రీ కె. బెంజిమెన్, విజయవాడ, కృష్ణా జిల్లా | రూ. | 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. | 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. | 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. | 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. | 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. | 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. | 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. | 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. | 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. | 150 |

**డిసెంబర్ నెలలో చందాకట్టిన వారు**

| | | |
|---|---|---|
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. | 500 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**


## క్రిస్మస్ స్పెషల్ బైబిల్ క్విజ్ జవాబులు

**1.** యెషయా 7:14 (మత్తయి 1:23) **2.** గలిలయలోని నజరేతు నుండి (మార్కు 1:9) **3.** మూడు నెలలు (లూకా 1:56) **4.** బేత్సయిదా (యోహాను 1:44) **5.** అర్కెలా (మత్తయి 2:22-23) **6.** అల్ఫయి (మార్కు 2:14) **7.** పెనూయేలు (లూకా 2:36) **8.** నికోదేము (యోహాను 3:1) **9.** ద్వితీయోపదేశకాండము 8:3 (మత్తయి 4:4) **10.** దెకపోలి (మార్కు 5:20) **11.** నాయీను (లూకా 7:11) **12.** యవల పిండితో చేసిన రొట్టెలు (యోహాను 6:9) **13.** 42 తరములు (మత్తయి 1:17) **14.** గ్రీసు దేశస్థురాలు (మార్కు 7:26) **15.** మరియ గురించి మార్తతో (లూకా 10:41,42) **16.** నాలుగు దినములు (యోహాను 11:17) **17.** పేతురు (మత్తయి 17:24-27) **18.** జెబదయి (మార్కు 10:35) **19.** బేత్పగే, బేతనియ (లూకా 19:29) **20.** కయప (యోహాను 18:14)

## ఈ నెల ప్రశ్న -జనవరి-2020

**ఏ కొండ మీద రక్షకులు పుట్టుదురు?**

(ఓబద్యా) (రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**డిసెంబర్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

జవాబు : బుద్ధి చెప్పువారి మీద (ఆమోసు 5:10)

1) శ్రీమతి కె. లలితాభాగ్యం, కనిగిరి, ప్రకాశం జిల్లా
2) శ్రీమతి.యస్‌డి. మాలిని, ఒంగోలు ప్రకాశం జిల్లా
3) శ్రీమతి జె.డి.సుహాసిని, రాజమండ్రి
4) పాస్టర్ జె.జయరాములు, కాకినాడ, తూ.గో.జిల్లా
5) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ
6) శ్రీమతి జయమ్మలాబాను, గుంతకల్, అనంతపురం జిల్లా

**క్రిస్మస్ స్పెషల్ క్విజ్ పశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి జె.డి.సుహాసిని,** రాజమండ్రి, తూ.గో. జిల్లా
2) **శ్రీ పి.చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
3) **పాస్టర్ జె.జయరాములు,** కాకినాడ, తూ.గో.జిల్లా
4) **శ్రీమతి కె.లలితాభాగ్యం,** కనిగిరి, ప్రకాశం జిల్లా
5) **శ్రీమతి.యస్‌డి. మాలిని,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
6) **శ్రీమతి కె. సుభద్ర,** విజయవాడ
7) **శ్రీమతి జయమ్మలాబాను,** గుంతకల్లు, అనంతపురంజిల్లా



# అక్షరయజ్ఞం

**బైబిల్ క్విజ్ - 53**

(మత్తయి 21-28, మార్కు 1-12 అధ్యాయాలు)



**శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్**

1. యేసు యెరూషలేము నుండి ఎక్కడికి వెళ్ళి బస చేసెను? (మత్తయి 21అ)
2. కైసరుకు పన్నిచ్చుట న్యాయమా? కాదా? అని అడుగుటకు పరిసయ్యులు ఎవరితో తమ శిష్యుల ను యేసునొద్దకు పంపిరి? (22అ)
3. బరకీయ కుమారుని పేరేమిటి? (23అ)
4. ఏమి విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును? (24అ)
5. ఎవరు నిత్యజీవమునకు పోవుదురు? (25అ)
6. బేతనియలోని కుష్ఠరోగి ఎవరు? (26అ)
7. గొల్గొతా అనగా అర్థమేమిటి? (27అ)
8. మీరు వెళ్ళి సమస్త జనులను ---- గా చేయుడి పూరించండి. (28అ)
9. యాకోబు తండ్రి పేరేమిటి? (మార్కు 1అ)
10. ఎవరు విశ్రాంతిదినముకు ప్రభువైయున్నాడు? (2అ)
11. జబదయి కుమారులకు యేసు ఏమని పేరు పెట్టెను? (3అ)
12. ----తేటపరచబడకపోదు. పూరించుము (4అ)
13. యాయీరు చిన్నకుమార్తె వయస్సెంత? (5అ)
14. హేరోదు సహోదరుని పేరేమిటి? (6అ)
15. ఎప్ఫతా అను మాటకు అర్థమేమి? (7అ)
16. నీవు క్రీస్తువని ఆయనతో చెప్పినది ఎవరు? (8అ)
17. ప్రతివానికి ఉప్పుసారము దేనివలన కలుగును? (9అ)
18. తీమయి కుమారుని పేరేమిటి? (10అ)
19. సాయంకాలమైనందున యేసు 12మందిలో కూడ ఎక్కడకు వెళ్ళెను? (11అ)
20. పునరుత్థానము లేదని చెప్పెడి వారు ఎవరు? (12అ)

**గమనిక**

మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **" బైబిల్ క్విజ్ - 53 "** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి "నా కుమారి" (మోయాబీయురాలి కథ) అను పుస్తకము (వెల రూ. 70/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**గమనిక**

ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించ వచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించాలన్నదే మా ఉద్దేశ్యం.